RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:240 హైదరాబాద్, శనివారం, 29 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## దుబ్బాకలో స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు స్థల పరిశీలన.. సీఎం రేవంత్ ఆదేశం

%హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవోకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు హబ్సీపూర్‌-లచ్చపేట్ 2 వరుసల రోడ్డుకు రూ.35 కోట్లు మంజూరు చేశారు. హామ్(%నూావీ%) మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. (




## మయన్మార్, థాయ్ ల్యాండ్ దేశాలలో భారీ భూకపం

### మయన్మార్, థాయ్ ల్యాండ్ దేశాలలో శుక్రవారం భారీ భూకపం సంబవించింది.

రిక్టర్ స్కేల్ మీద ఈ తీవ్రత 7.7 గా నమోదైంది.. ఈ భూకంపం ధాటికి ఆయా దేశాలలో బారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం.. దీని తీవ్రతకు పలు భవనాలు కుప్పకూలాయి. ప్రజలు ఇళ్ల నుంచి భయంతో పరుగులు తీశారు.. మరికొందరు ప్రాణాలు రక్షించేందుకు ఈల కొలనులలో దూకారు.. ఇక బ్యాంకాంక్ లో ఈ భూకంప తీవ్రత 7.3 గా నమోదైంది. ఈ నగరంలో అనేక భవనాలు నేలమట్టమైనట్లు అక్కడి మీడియా వెల్లడించింది.. సహాయ కార్యక్రమాల కోసం సైన్యాన్ని రంగంలోకి దించారు.. వందలాది మంది క్షతగాత్రులను సమీపంలోని హాస్పిటల్స్ కు తరలిస్తున్నారు.. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.. కాగా, ఈ దేశాలలో ముందు జాగ్రత్త చర్యలుగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు.





## 90 శాతం వడ్డీ మాఫీ... ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..

హైదరాబాద్, మార్చి 28,

తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది.2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు.రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు.సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాపీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది.కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది.నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చినందున వెంటనే ఆస్తిపన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు చెల్లించే పన్నులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉందని తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ అధికారులు కోరుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లో మినహా ఏ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో ఆస్తిపనుసులు కాలేదు, కొన్నిచోట్ల 70% మరికొన్నిచోట్ల 90% వరకు పన్ను వసూలు అయింది. 100% ఆస్తిపన్ను వసూలు కావాలంటే ప్రస్తుతం ఇచ్చిన ఆస్తిపన్నులో 90శాతం వడ్డీ మాఫీ వన్ టైం సెటిల్మెంట్ ను నగర ప్రజలు స్వాగతిస్తు మరో 15 రోజుల వరకు పొడిగిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మార్చి 31 లోగా చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందంటూ గడుపు విధించారని, ఈ ఐదు రోజుల్లో 30వ తేదీన ఉగాది, 31న రంజాన్ పండుగలు ఉన్నందున వడ్డీ మాఫీ పథకాన్ని పొడగించాలని ప్రజలు కోరుతున్నారు. వడ్డీ మాఫీ గడువును పొడగిస్తేనే వంద శాతం ఆస్తిపన్ను వసూలవుతాయని, ఐదురోజుల్లో టార్గెట్ చేరుకోవడం కష్టమేనని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

## అమెరికా, భారత్ మధ్య చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 28,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(ంజూతీతిశ్రీ) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

## కేబినెట్ కు ఎస్సీ వర్గీకరణ గండం...

హైదరాబాద్, మార్చి 28,

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల,మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్టానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్ననేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట.అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా ప్రతినిధులకు నచ్చలేదు. అదే టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి



చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట.అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట.

దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది.ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 28,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు.



టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

భారత శక్తి
VOICE OF INDIAN

## కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటా సెట్ ద్వారా ఒక అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పుడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా పిఠాపురం

కాకినాడ, మార్చి 28,

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కల్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కల్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కల్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కల్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కల్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కల్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కల్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు

పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఊటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## ఇలా అయితే ఎలా..తమ్ముళ్ల మధనం

విజయవాడ, మార్చి 28

నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ ఇలా కనపడుతుంది. “చంద్రబాబు చేసే పనులు ఇట్లాగే ఉంటాయి పవర్ హ్యాండ్ లూమ్ కి ఉచిత విద్యుత్ ఇవ్వచ్చు. కానీ చంనేతన్న ఇళ్లకు కూడా ఉచితంగా విద్యుత్తు ఇస్తానంటున్నారు. వాళ్ల ఓట్లు ఒక నాలుగు లక్షలు ఉంటాయి వీళ్ళకిస్తే మిగతా బీసీ కులాలు కోటి పైన ఓట్లు పోగొట్టుకుంటారు. హ్యూమన్ సైకాలజీ చదివి రాజకీయాల్లోకి రావాలి. ఆ వర్గం నాలుగు ఐదు లక్షలు ఓట్లలో మనకు ఒక 65% పడి ఉంటే జగన్ కు 35% పడి ఉంటాయి . చంద్రబాబు ఇప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తానంటున్నాడు. ఇళ్ళకి ఆయన ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఒక ఫైవ్ పర్సెంట్ మారుతాయి అంటే ఒక 25 వేల ఓట్లు మారుతాయి కానీ 30 నుంచి 40 లక్షల కోట్లు యాంటీ అవుతాయి. ఈ చిన్న లాజిక్ మర్చిపోతే ఎట్లా?” అని ప్రశ్నించారు. “మా ఊళ్లో కరుడుగట్టిన వైసిపి వాడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారు. అతనికి పని చేసి పెట్టారని 100 మంది కార్యకర్తలు యాంటీ అయిపోయారు” అంటూ పోస్టు వైరల్ గా మారింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డిలకు ముందస్తు బెయిల్

విజయవాడ, మార్చి 28,ల

సజ్జల రామకృష్ణారెడ్డి,ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిల్ పొందారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీసులకు తను మాట్లాడిన మాటలు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ఉపయోగించిన భాష అంతా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి ప్రోద్భలం వల్లనే మాట్లాడానని నేరం అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తమనూ అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి వీరిద్దరూ కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. వారి పిటిషన్ ను విచారించిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని వారు కోర్టులో వాదించారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్ప ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికితీసుకెఎల్లారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోర్టులో కోరారు. ఈ మేరకు కోర్టు బెయిల్ మంజరు చేసింది. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు,



లోకేష్, పవన్ కళ్యాణ్ లపై ప్రెస్ మీట్ లు పెట్టి రాయలేని భాషలో దుర్భాషలాడారు పోసాని. కూటమి అధికారం లోకి రాగానే తాను ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించి సైలెంట్ అయిపోయారు పోసాని. అయితే గతంలో ఆయన వాడిన భాష తమ మనోభావాలు దెబ్బతీసాయి అంటూ కంప్లైంట్స్ రావడం తో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అయితే సజ్జల చెబితేనే తాను అలా తిట్టాను అంటూ పోసాని పోలీసులు ముందు ఒప్పుకున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ సోషల్ మీడియా బాధ్యతలను సజ్జల కుమారుడు భార్గవ్ రెడ్డి నిర్వహించారు. అప్పటి సోషల్ మీడియా యాక్టివిస్టులు, అందరు ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు, వైసీపీకి అనుకూలంగా పనిచేసిన యూట్యూబర్లు భార్గవ్ రెడ్డి కనుసన్నల్లోనే పనిచేసేవారని అప్పటి ప్రతిపక్షమైన టిడిపి జనసేన పార్టీల నేతలు కార్యకర్తలపై సోషల్ మీడియాలో చెప్పలేని భాషతో విరుచుకుపడింది భార్గవ్ రెడ్డి సూచనలతోనే అని టిడిపి జనసేన నాయకులు ఆరోపిస్తూ ఉంటారు. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలన్నీ వాటిని దృష్టిలో పెట్టుకుని తమను అరెస్టు చేసే దిశగా నడుస్తున్నాయని భావించిన భార్గవ్ రెడ్డి ,అయన తండ్రి సజ్జల ముందస్తు బెయిల్ పొందారు.

## ప్రొద్దుటూరులో టెన్షన్ టెన్షన్

కడప

గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో శుక్రవారం ప్రొద్దుటూరులో ఉద్రిక్తత నెలకొంది. ప్రొద్దుటూరులో వైసిపి, టిడిపి నేతలు హౌస్ అరెస్టు అయ్యారు. గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. రెండవ రోజు ఉపసర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేందుకే ఈ చర్యలు అని పోలీసులు అంటున్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా గురువారం చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మూడంచల భద్రత ఏర్పాటుచేసారు. గోపవరం పంచాయతీలో 20 మంది వార్డు మెంబర్లు వున్నారు. తమ వద్ద 13 మంది వార్డు మెంబర్లు ఉన్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఉప సర్పంచ్ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాఘవరెడ్డి బరిలో వున్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విభేదించి టిడిపిలో ఐదు మంది వార్డు మెంబర్లు చేరారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్ పవన్ టిడిపి వైపు వెళ్లడంతో టిడిపి బలం ఏడు కు చేరుకుంది. మరి అధికార టిడిపి పార్టీ ఎలా వ్యవహరిస్తుందోనని ప్రొద్దుటూరులో ఉత్కంఠత నెలకొంది. ఈ రోజైనా ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందా లేదా అని స్థానికులు టెన్షన్ టెన్షన్ గా వున్నారు. టిడిపి వ్యూహం పై అంచనాలు వేస్తున్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూగా టిడిపి సభ్యత్వం పొందాలి

రాయచోటి,రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విరివిగా టిడిపి సభ్యత్వ నమోదు పొందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వం పొందిన సభ్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి,గాలివీడు,లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు పొందాలన్నారు.రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటికే 65 వేల మంది పైచిలుకు సభ్యులు టిడిపి సభ్యత్వం పొందడం జరిగిందన్నారు.సభ్యత్వం పొందిన వారందరికీ ఇంటింటికి వెళ్లి వారికి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా తీసుకొని ఎప్పుడు ఎక్కడ లేని విధంగా సభ్యత్వాలు చేయించి కార్యకర్తల యొక్క భవిష్యత్తుకు పునాదులు వేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించి ఏ ప్రాంతీయ పార్టీకి దక్కని గౌరవం టిడిపికి దక్కిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది మరింత లబ్ధి పొందాలన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు.

## ఇఫ్తార్ విందుల ద్వారా స్నేహభావం పెంపొందుతుంది

## సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి

కమాన్ పూర్ ( ఇఫ్తార్ విందులు ద్వారా స్నేహ పూర్వక వాతావరణం పెంపొందిస్తాయని లోక కళ్యాణ అర్థమే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు చేపడతారని బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల అధ్యక్షుడు కన్నాల సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలో ఉన్న వారితో పలు రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ వారికి అందించారు . అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పవిత్ర రంజాన్ పండుగ మాసంలో ముస్లిం మైనార్టీ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం బహు పుణ్య కార్యక్రమం అన్నారు. అన్ని కులాలు మతాలు సమానమే నన్న భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవాన్ని భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకుంటారని స్పష్టం చేశారు. సర్వమత సారాంశం ఒక్కటేనన్న భావాన్ని ప్రజల్లో కల్పించాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఖాళీ ఖ్వ మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీర్, మాజీ ఎంపిటిసి అతిక్ ఫయాజ్ డిష్ ట దీర్ చాంద్ పాషా యువ నాయకుల తో పాటు ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి హుండీ లెక్కింపు

బద్వేలు

రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి హుండీలు లెక్కించగా రూ. 9,07,554.00 రూపాయలు నగదు, 5.గ్రాముల బంగారు, 3.20 గ్రాములు వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.14,407 భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ భారతి,ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, ఆలయ దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ పాలక మండలి సభ్యుడు వెంకట రామిరెడ్డి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా ను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

ఢిల్లీ :

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీ ఆన్ అబ్సెన్స్ ఆఫ్ మెంబర్ ఫ్రమ్ ది సిట్టింగ్ ఆఫ్ ది హౌస్ లో సభ్యుడిగా తనని నియమించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదములు తెలిపారు.

## స్కూలు ముందు తల్లిదండ్రుల ఆందోళన

కొమురం భీం జిల్లా

కాగజ్నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ స్కూల్ లో ఫీజుల విషయంలో పేరెంట్స్ ప్రిన్సిపాల్ కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఫీజులు చెల్లించని పిల్లలను ప్రిన్సిపాల్ బయటే నిలుపోబెట్టడంతో శుక్రవారం స్కూల్ వద్ద పేరెంట్స్ ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. గుడి ముందు అడుక్కునైనా ఫీజులు చెల్లించాలని ప్రిన్సిపాల్ అన్నాడని, ఫీజులు కట్ట లేనప్పుడు ప్రభుత్వ పాఠశాలలో వేయాలని అన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాష్ రూమ్స్ సరిగ్గా లేవని పలుమార్లు ప్రిన్సిపాల్ కు తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా

## బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను పట్టించుకోవడంలేదు. వరంగల్ అమ్మవారి సాక్షిగా రైతు డిక్లరేషన్ ను ప్రవేశపెట్టిన పార్టీ అధికారంలోకి రాగానే రైతులను నిండా ముంచుతుందని నిజామాబాద్ అర్బన్. ఎమ్మెల్యే బిజెపి నేత దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు.

# కొరకుగాని కొయ్యలా మారుతున్న అధికారులు

తిరుపతి, మార్చి 28,

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత వైసీపీ హయంలో పనిచేసిన అఖిల భారత సర్వీసు అధికారులు ఆ పార్టీ కార్యకర్తల్లా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు కూడా వారు కూటమి ప్రభుత్వం అంటే లెక్క లేనట్లు వ్యవహరిస్తున్నారని టిడిపి నేతలు సీరియస్ అవుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ పరిస్థితి దారుణంగా ఉందని నాయకులు వాపోతున్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వ్యవహరిస్తున్న తీరుతో అసలేం జరుగుతుందో అంతుపట్టడం లేదని క్యాడర్ వాపోతోంది. సీఎం వచ్చినప్పుడు మాత్రం తల ఊపి తర్వాత తమదైన రీతిలో ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. టిడిపిలోని కొంతమంది అధికారుల సహకారంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా తయారైందంట.చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు తీరుపై బహిరంగంగా విమర్శలు చేసారు మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి. పుంగనూరులో టిడిపి కార్యకర్త రామకృష్ణను వైసీపీ కార్యకర్తలు, నాయకులు కలసి హత్య చేశారు. దానిపై అమర్‌నాథ్ మదనపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఎస్పీ ఇప్పటికి వైసీపీ తొత్తులుగా ఉన్న పోలీసులను కొనసాగిస్తున్నారని విమర్శించారు. దాన్ని మనసులో పెట్టుకొని ఎస్పీ ఏకంగా వందలాది పోలీసులను ఇష్టానుసారం బదిలీలు చేసారని తాజాగా అమర్నాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి అనుకూలంగా ఉన్న వారిని బదిలీ చేయమంటే అందరిని బదిలీ చేసి వారి పెళ్ళాం పిల్లల చేత తనను తిట్టిస్తున్నారని మండిపడ్డారు.బదిలీల సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధుల ఇచ్చిన సిఫార్సులను బుట్ట దాఖలు చేసారట. క్షేత్ర స్థాయిలో డిఎస్పీ, సీఐలను కనీసం వారి గురించి ఏమాత్రం డేటా తీసుకోకుండా నాలుగు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు స్టాండింగ్ పేరుతో బదిలీ చేశారని, దాంతో పాటు మహిళ పీఎస్‌లో రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్న వారిని తీసుకెళ్ళి సమస్యాత్మక స్టేషన్‌లకు పంపారంట. మొత్తం మీదా కావాలనే టిడిపికి చెడ్డ పేరు వచ్చే విధంగా ఆయన చేశారని అంటున్నారు.జిల్లాలో రెవెన్యూతో పాటు ఇతర శాఖలలో కూడా ఇదే పరిస్థితి ఉందంట. గత ప్రభుత్వంలో కీలక శాఖలలో కొనసాగిన వారికి ఇన్ చార్జ్ బాధ్యతలు ఇచ్చి కొనసాగిస్తున్నారంట. గతంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓఎస్డీగా పనిచేసిన వ్యక్తికి కీలక బాధ్యతలు ఇచ్చారని ఒక ఎమ్మెల్యే సీఎంఓ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంట. అదే విధంగా తిరుపతి నగరపాలక సంస్థలో కమిషనర్ కూటమి నేతలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసారు. గతంలో డిప్యూటేషన్ పై వచ్చిన నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌ను బదిలీ చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నా ఏమాత్రం పట్టించుకోకుండా కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.అన్నమయ్య జిల్లాలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూటమి నేతలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదంటున్నారు. తంబళ్లపల్లి, మదనపల్లిల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు దందాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు కొంతమంది అధికారుల తీరుతో విసిగి పోతున్నామని కార్యకర్తలు వాపోతున్నారు. వారందరు సిఎంఓ తమకు అండగా ఉందని అంటున్నారట. నాయకుడు ఎవరైనా ప్రశ్నిస్తే సిఎంఓలోని ఓ అధికారి పేరు చెబుతున్నారంట. గతంలో తిరుపతి నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ ఎంపికలో టిడిపికి చెందిన న్యాయవాదికి కాకుండా మరో వ్యక్తి కి ఇవ్వడానికి ప్రయత్నించారు. అప్పుడు నిలదీస్తే కమిషనర్ సిఎంఓలోని ఒక అధికారి పేరు చెప్పి బెదిరించారంట.గతంలో డిప్యుటేషన్ మీద వచ్చిన అధికారులను యధావిధిగా కొనసాగిస్తున్నారు. వారంత వైసీపీ సానుభూతిపరులన్న ఆరోపణలున్నాయి. చివరకు పదవి విరమణ పొందిన అధికారిని సైతం సలహాదారుగా కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో డిప్యూటేషన్ పై వచ్చిన వారిని బయటకు పంపడానికి మీనామేషాలు లెక్కిస్తున్నారట. మొత్తం మీద ఎన్నికలలో తాము కష్ట పడి పనిచేసామా? లేకా అఖిల భారత సర్వీసు అధికారులు పనిచేసారా అని నాయకులను కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. మరో వైపు గత 9నెలలుగా జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై సీనియర్ నాయకులు గళం విప్పడానికి సిద్ధమవుతున్నారట. ఆత్మాభిమానం చంపుకుని అధికారుల పెత్తనంలో బతకడం కంటే రాజకీయాలకు దూరం కావడం మేలని చాలామంది సీనియర్ కార్యకర్తలు, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన వారు అభిప్రాయపడుతున్నారు.

## యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి:

అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. దీని ద్వారా ఆర్థిక పురోగతి సాధించుకోవాలన్నారు.

ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ తదితర ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ ప్రబిబిజబ://బిఐఐనీఎఐఎబనివబి.ఇఞఞ.ఞనీఌ.తిని వెబ్సైట్ నందు ఏప్రిల్ 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆళ్లపల్లి ఎస్సై దాష్టీకం

భద్రాద్రి కొత్తగూడెం

తన భర్త ఖలీద్ పాషాను ఆళ్లపల్లి ఎస్సై రతీష్ అకారణంగా కొట్టి చిత్రహింసలకు గురి చేసాడని ఆరోపిస్తూ పాషా భార్య ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాలతో ఎస్సై రతీష్ పై డీఎస్పీ చంద్రబాను విచారణ చేపట్టారు. తనను అకారణంగా కొట్టి చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై రతీష్ ను సస్పెండ్ చేయాలని బాధితుడు ఖలీద్ పాషా డిమాండ్ చేసాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, లచ్చగూడెం గ్రామానికి చెందిన ఖలీద్ పాషా ఈనెల 23వ తేదీన ఆళ్లపల్లి మండలం, మర్కోడు లో తన బంధువుల ఇంట్లో ఇఫ్తార్ విందుకు భార్య పిల్లలు , స్నేహితుడితో కలిసి కారులో తిరిగి వస్తుండగా ఆళ్లపల్లి పిఎస్ వద్ద ఎస్సై రతీష్ ఖలీద్ పాషా కారును ఆపి చెక్ చేసుకున్నాడు. ఎస్సై రతీష్ ఆళ్లపల్లి పిఎస్ వద్దావాహన తనిఖీలు చేస్తుండగా , మర్కోడు నుండి కారులో వస్తున్న ఖలీద్ పాషా కారుని ఎస్సై ఆపమనడంతో . ఖలీద్ పాషా తన కారును ముందుకు తీసుకెళ్లి ఆపి ఎస్సై రతీష్ ను కలిశాడు. ఆపమన్నప్పుడు ఆపకుండా ముందుకెళ్లి పోయావేంటని కోపోద్రిక్తుడై ఎస్ఐ రతీష్ తనను కొట్టి చిత్రహింసలకు గురి చేశాడని, అడ్డు వచ్చిన తన తల్లిని, భార్యను నెట్టేసి దుర్భాషలాడాడని ఖలీద్ పాషా ఫిర్యాదులో పేర్కొన్నాడు . తను ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ మద్యం తాగి కారు నడుపుతున్నావని ఆరోపిస్తూ తనను కొట్టాడని పాషా ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పోలీస్ స్టేషన్లో తనను బలవంతంగా మద్యం తాగినట్లు లెటర్ రాయించుకున్నారని ఖలీద్ పాషా తెలిపాడు. ఎస్సై రతీష్ సంబంధిత పోలీస్ సిబ్బంది తమ తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం ఉపవాస దీక్షలో ఉన్న తనపై మద్యం తాగాడని ఆరోపించి తన మనోభావాలకు భంగం కలిగించేలా ప్రవర్తించారని ఆరోపించారు.లతన భర్త ఖలీద్ పాషా ను దూషించి, చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై రతీష్ పై చర్యలు తీసుకోవాలని భార్య ఈనెల 25వ తేదీన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు స్పందించిన ఎస్పీ ,ఎస్సై రతీష్ పై విచారణ కొరకు ఇల్లందు డీఎస్పీని ఆదేశించారు. ఇల్లందు డిఎస్పి విచారణ చేపట్టారు. అంతేగాక ఖలీద్ పాషా మానవ హక్కుల కమిషనర్, డీజిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# తిరుమలలో సేంద్రియ ఉత్పత్తుల బండారం

తిరుమల, మార్చి 28,

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. శ్రీవారి నిత్య నైవేద్యాలు, ప్రసాదాల పరమ పవిత్రంగా భావిస్తుంటారు. అలాంటి ప్రసాదాల కోసం సరఫరా చేసిన సేంద్రియ ఉత్పత్తుల బండారం బయట పడింది. ఆర్గానిక్ సరుకుల వ్యవహారంలో డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా దాతలకు ప్రయోజనాలు చేకూర్చినట్లు తేలడంతో టీటీడీ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆర్గానిక్ ప్రసాదాల తయారీని నిలిపి వేసిన టీటీడీ అంతులేని ప్రయోజనాలను పొందిన దాతలకు చెక్ పెట్టింది.తిరుమల శ్రీవెంకటేశ్వరుడు అలంకార ప్రియుడే కాదు. మంచి భోజన ప్రియుడు కూడా. అందుకే వెంకన్నకు రోజు వివిధ రకాల నిత్య నైవేద్యాలు ప్రసాదాలు శ్రీవారి వంటశాలలో తయారవుతాయి. ఎంతో రుచి సువాసన భక్తులను నోరూరించేలా ఉంటాయి. అయితే అలాంటి ప్రసాదాల తయారీ లో గత ప్రభుత్వం అపచారం జరిగిందన్న కూటమి ప్రభుత్వం సేంద్రియ ఉత్పత్తుల సరఫరాలో జరిగిన లాలూచీని బయటపెట్టింది.శ్రీ వెంకటేశ్వర నిత్య నైవేద్యాలకు ఆర్గానిక్ సరుకులను వాడాలని తీర్మానించిన గత ప్రభుత్వం, ఇందులో భాగంగానే అప్పట్లో రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను సేకరించింది. ఈ మేరకు నిర్ణయించి అమలు చేసింది. 2021లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించి, సేంద్రియ ఉత్పత్తులతో వెంకన్న నిత్య నైవేద్యాలు తయారు చేసేందుకు టీటీడీ ఉపక్రమించింది. ఈ మేరకు తయారు చేసిన ప్రసాదాలు రుచిగా లేవన్న ఆరోపణలు అప్పట్లో వచ్చినా టీటీడీ పెద్దగా పట్టించుకోకుండానే ఆర్గానిక్ ఉత్పత్తులతోనే ప్రసాదాల తయారీ కొనసాగించింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్గానిక్ ఉత్పత్తులతో తయారు చేస్తున్న ప్రసాదాలను నిలిపి వేసింది. ఈ వ్యవహారంపై టీటీడీ పాలక మండలి కూడా దృష్టి పెట్టింది. ఎవరి ప్రయోజనాల కోసం సేంద్రియ ఉత్పత్తులను ప్రసాదాల తయారీ కోసం వినియోగించారు. సరఫరా చేసిన వాళ్లకు, దాతలుగా ఆర్గానిక్ సరుకులను ఇచ్చిన వారికి సమకూర్చిన ప్రయోజనాలపై ఆరా తీసింది.ఈ మేరకు గతేడాది అక్టోబర్ లో జరిగిన పాలక మండలిలోనే ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. నాసిరకం సరుకులకు చెక్ పెట్టి ప్రసాదాల తయారీలో నాణ్యత పెంచిన టీటీడీ ఆర్గానిక్ ఉత్పత్తుల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ నిర్వహించింది. గత ప్రభుత్వ హయంలో టీటీడీకీ ఆర్గానిక్ సరుకులు సరఫరా చేసిన వారి వివరాలను సేకరించింది. పొందిన ప్రయోజనాలపై దృష్టి పెట్టిన విజిలెన్స్, ప్రకృతి వ్యవసాయం చేసి ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేసిన రైతులను ఆరా తీసింది. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అమలాపురం కు చెందిన శ్రీనివాస సేవా ట్రస్ట్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాకం వెలుగు చూసింది.నిమ్మకాయల సత్యనారాయణ అనే వ్యక్తి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేయడం ద్వారా అంతులేని ప్రయోజనాలు పొందినట్లు గుర్తించిన విజిలెన్స్ ఈ మేరకు లోతుగా దర్యాప్తు నిర్వహించింది. ప్రకృతి వ్యవసాయం చేసి టీటీడీకి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేసిన రైతులు 85 మంది వరకు ఉన్నారని, వాళ్లను దాతలుగా గుర్తించి డొనేషన్ పాసు పుస్తకాలు జారీ చేసినట్లు గుర్తించింది. శ్రీవారికి రూ.10 లక్షలు డొనేషన్ చేసే దాతలకు ఇచ్చే ప్రివిలైజ్‌ను కల్పించిన టీటీడీ ఈ మేరకు డొనేషన్ పాస్ పుస్తకాలులను జారీ చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. ఏడాదిలో మూడుసార్లు శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకునేందుకు ఛాన్స్ ఉన్న డొనేషన్ పాస్ పుస్తకాన్ని పొందిన సత్యనారాయణ ఈ వ్యవహారంలో కింగ్ పిన్ గా గుర్తించింది. ప్రకృతి వ్యవసాయం చేసి సేంద్రియ ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేశామన్న రైతుల వద్దకే వెళ్లి వివరాలను సేకరించింది. ఇందులో చాలామంది రైతులు అలాంటి ఉత్పత్తులు సాగు చేయలేదని, కొందరు రైతులే లేరని తేలింది. దీంతో అవాక్కైనా టీటీడీ మూడు రోజుల క్రితం జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీకి సేంద్రియ సరుకుల పేరుతో నాసిరకం సరుకులు సరఫరా చేసినట్లుగా భావించింది.ఇక ఆర్గానిక్ సరుకులు సరఫరా చేసినట్లుగా ప్రివిలైజ్ పాసు పుస్తకాలు పొందిన దాతల ప్రయోజనాలను టీటీడీ కట్ చేసింది. ఇకపై ఆ దాత నుంచి ఎలాంటి దానాలు అక్కర్లేదన్న నిర్ణయాన్ని ప్రకటించిన టీటీడీ ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టింది. డొనేషన్లుగా సరుకులు సరఫరా చేసి ప్రివిలేజ్ పాసు పుస్తకాలు పొంది టీటీడీ ని బురిడీ కొట్టించిన దాతపై చర్యలకు సిద్ధమైంది.

## మావోయిస్టుల మందుపాతను నిర్వీర్యం చేసిన పోలీసులు

బీజాపూర్‌పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన భారీ మందు పాతరను భద్రతా బలగాలను నిర్వీర్యం చేసాయి. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్పాల్ పలనార్ మార్గమధ్యంలో 45 కిలోల ఐఈడీని పోలీసులు గుర్తించి నిర్వీర్యం చేసారు.

# సిద్ధార్థరెడ్డికి యువజన బాధ్యతలు

కర్నూలు, మార్చి 28,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కీలక నియామకాలు చేపడుతున్నారు. పార్టీకి వరుసగా నేతలు గుడ్ బై చెబుతున్న తరుణంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలో కొనసాగుతున్న వారికి బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమయ్యారు. పార్టీ అనుబంధ విభాగాల బలోపేతమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కీలక బాధ్యతలు కట్టబెట్టారు. కొంతమంది సీనియర్లతో పాటు మహిళా నేతలకు కూడా ప్రాధాన్యమిస్తూ అనుబంధ విభాగాలను ప్రకటించారు. త్వరలో జగన్ జిల్లాల పర్యటన ఉంటుందన్న నేపథ్యంలో ఈ నియామకాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.పార్టీలో క్రమశిక్షణ కమిటీని పునరుద్ధరించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా శెట్టిపల్లి రఘురామిరెడ్డి నియమించారు. సభ్యులుగా రెడ్డి శాంతి, తానేటి వనిత, కైలే అనిల్, విశ్వేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి బాధ్యతలు కట్టబెట్టారు జగన్. రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా కాకుమాను రాజశేఖర్ నియమితులయ్యారు. అయితే వీరి నియామకం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో జిల్లాల పర్యటనకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్న తరుణంలో.. ఈ నియామకాలు జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఎన్నికల ఫలితాల తర్వాత నేతలు వరుసగా పార్టీని వీడుతున్నారు. పార్టీలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి సైతం పదవులతో పాటు పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి వచ్చిన నేతలు సైతం బయటకు వెళ్లిపోయారు. అందుకే అనుబంధ విభాగాలను మరింత బలోపేతం చేయాలని భావించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ నుంచి బయటకు వెళ్లిన నేతల స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నారు. అయితే గత 10 ఏళ్లలో కనిపించని అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలని భావిస్తుండడం విశేషం.గత కొంతకాలంగా రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేశారు. పార్టీ అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు శాప్ చైర్మన్ పోస్ట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సైలెంట్ కావడంతో ఆయన పార్టీ మారతారని ప్రచారం జరిగింది. కానీ ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఏకంగా రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించడం విశేషం.

## మందుపాతర పేలి జవాన్ కు గాయాలు

నారాయణపూర్‌ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణ్ పూర్ జిల్లాలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి బస్తర్ ఫైటర్స్ బెటాలియన్ కు చెందిన ఒక జవాన్ కు గాయాలు అయ్యాయి. నారాయణపూర్ జిల్లా కుతుల్ పోలీస్ క్యాంప్ పరిధిలోని బెదమకోటి వద్ద మందుపాతర పేలింది. గాయాల పాలైన జవాన్ ను నారాయణపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. జవాన్ పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# తెరపైకి పీ 5 పాలసీ

గుంటూరు, మార్చి 28,

ఏపీలోవిష్ణవాత్మక పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలని భావిస్తోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పావులు కదుపుతోంది ఏపీ ప్రభుత్వం. ఉగాది నుంచి పి ఫోర్ పాలసీని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అమరావతిలో రెండు రోజులపాటు కలెక్టర్ల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. పేదరికం లేని ఏపీ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాగా కలెక్టర్ల సదస్సులో ఈసారి పి ఫోర్ అంశమే ప్రాధాన్యంగా నిలిచింది. ' పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్‌నర్ షిప్'.. ఇలా పి ఫోర్ గా తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అదే విషయాన్ని కలెక్టర్ల సదస్సులో వివరించి ప్రయత్నం చేశారు. ఇప్పటికే స్వర్ణాంధ్ర 2047 టార్గెట్ పెట్టుకున్న సంగతి తెలిసిందే. అందులో పది సూత్రాలను పరిగణలోకి తీసుకున్నారు. అందులో 0 పేదరికం ఒకటి. ఆర్థిక అంతరాలు తగ్గించేందుకు అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. పేదరికం నిర్మూలన అంటే ఆర్థికపరమైన అంశమే కాదు. పేద కుటుంబాలకు గృహ స్థలాలు, ఇల్లు, మరుగుదొడ్లు, తాగునీటి కనెక్షన్లు, గ్యాస్ కనెక్షన్లు, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు సౌర విద్యుత్ ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, హై స్పీడ్ ఇంటర్నెట్ వంటి సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెంది పేదరికం అనేది తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తోంది.అయితే పేదరిక నిర్మూలన విషయంలో దాతల సహకారం తీసుకోవాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. అందులో భాగంగానే సున్నా పేదరికం అమలు చేయాలని చూస్తోంది. ఈ పథకంలో లబ్ధిదారులను బంగారు కుటుంబాలుగా.. సహాయం చేసే ఆర్థికంగా బలమైన వారిని మార్గదర్శిగా పిలవనున్నారు. ఈ పేర్లను ప్రజల సూచనల మేరకు ఖరారు చేశారు. ఆర్థికంగా అండగా నిలిచి మార్గదర్శులు తమకు తోచిన విధంగా నిధులతో పాటు సమయం ఉన్నవారు ఆర్థిక విషయాల్లో సలహాలు, కెరీర్ గైడెన్స్, ఉద్యోగ అవకాశాలు, విద్యా ఖర్చులకు సహాయం, వ్యాపారాలకు పెట్టుబడి వంటి సహాయం కూడా అందించే అవకాశం కల్పించనుంది ఏపీ ప్రభుత్వం.

## ఆత్మహత్యకు పాల్పడబోతున్న విద్యార్థిని కాపాడిన గుంటూరు పోలీసులు

గుంటూరు

రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకోబోతున్న ఓ ప్రైవేట్ కాలేజీ విద్యార్థిని మంగళగిరి రూరల్ పోలీసులు కాపాడారు. గురువారం రాత్రి మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శేఖర్ బాబు, కానిస్టేబుల్ సాగర్ బాబు తమ విధులను ముగించుకొని మంగళగిరి నుండి గుంటూరు తిరిగి ఇంటికి వచ్చే సమయంలో గడ్డిపాడు రైల్వే గేటు వద్దకు చేరుకోగానే అక్కడ గేటుకు కొంత దూరంలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడాలనే ఉద్దేశంతో రైలు పట్టాలపై పడుకోడానికి సిద్ధమవుతుండటం గమనించారు. వెంటనే అతని వద్దకు చేరుకుని అతన్ని ఆ ప్రయత్నం నుండి కాపాడి అక్కడ నుండి బయటకు తీసుకువచ్చారు. తరువాత అతన్ని సముదాయించి, ధైర్యం చెప్పి విచారించగా అతను ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతున్నాడని, వ్యక్తిగత కారణాల వలన మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోడానికి వచ్చాడని తెలుసుకుని, తల్లిదండ్రులకు అతన్ని అప్పగించారు. ఆత్మహత్యాయత్నం నుండి యువకుడిని కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

## అత్తింటి వేధింపులకు తాళలేక వివాహిత ఆత్మహత్య

అత్తింటి వేధింపులకు తాళలేక పెళ్లైన నాలుగు నెలలకే ఓ వివాహిత భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అన్నబోయిన సౌజన్య ( 28) గత నవంబర్ 13న ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్ పూర్ కు చెందిన శరీఫ్ తో వివాహం జరిగింది. 22 తులాల బంగారం..5లక్షల నగదు కట్నం గా ఇవ్వడం జరిగింది. చిన్నప్పుడు గుండెలో చిన్న రంధ్రం ఉండటంతో అప్పట్లోనే ఆపరేషన్ అయింది. అయితే ఈ విషయంతో భర్త, అత్తమామలు..ఆడపడుచులు నిత్యం గొడవ ..ఇంట్లోంచి వెళ్లి పోవాలని...నిత్యం తనను టార్చర్ పెడుతున్నారంటూ నిన్న ఉదయం కుటుంబీకులకు ఫోన్ చేసి కన్నీరు పెట్టుకుందని సమాచారం.. ఆ తరువాత నిన్న ( 27) మధ్యాహ్నం భవనం పై దూకడంతో గాంధీలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

## హనుమకొండలో చెడ్డీ గ్యాంగ్ హల్ చల్

హనుమకొండ

హనుమకొండలో చెడ్డీ గ్యాంగ్ హల్ చల్ చేస్తుంది. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనివర్సిటీ ఫస్ట్ గేట్ ఎదురుగా ఉన్న ఒక ఇంట్లో దొంగతనం చేసింది చెడ్డీ గ్యాంగ్. చెడ్డీ గ్యాంగ్ కోసం పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. నగరంలోని లాడ్జిలు హోటల్ల లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. ఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ తో సహా హన్మకొండ సుబేదారి యూనివర్సిటీ సిఐ లు నగరం మొత్తం సీసీ కెమెరాల ఆధారంగా దొంగలు ఎటువైపు వెళ్లారనేది ఆరాతీస్తున్నారు. మొత్తం మీద నగరంలోకి చెడ్డీ గ్యాంగ్ రావడంతో పోలీసులు కంటిమీద కునుకు లేకుండా దొంగల కోసం గాలిస్తున్నారు.

## మైనర్లకు శిక్షణనిస్తున్న మావోయిస్టులు

ఖమ్మం: ఆపరేషన్ కగార్ తో కుదేలవుతున్న మావోయిస్టు పార్టీ ఇప్పుడు మైనర్ లను రిక్రూట్మెంట్ చేసుకొని వారికి శిక్షణ ఇస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నేడుతున్నారని చర్లిపూడ్ పోలీసులు వెల్లడించారు.తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టు నేత వరంగల్ కు చెందిన సుధాకర్ అలియాస్ సారయ్య వద్ద లభ్యమైన 4 పేజీల తెలుగు లేఖలో ఈ విషయం వెల్లడైందని పోలీసులు వివరించారు.మాడ్ డివిజన్ లోని ఇంద్రావతి మరో ప్రాంతం నుంచి 25 మందిని ఇంకోపోట నుంచి 130 మందిని రిక్రూట్మెంట్ చేశాం. జనతన సర్కార్ గ్రామ కమిటీలు న్యూటీని చేశాకే వారిని నియమించుకున్నాం,కొత్తగా నియమితులైన వారిలో 12-13 ఏళ్ల వారు 65 మంది, 14-17 ఏళ్ల వయసులో ఉన్నవారు 40 మంది ఉన్నారు. మిగతా 50 మంది వయసు 18-22 మధ్యలో ఉంది. వీరందరికీ ఐదు నెలలుపాటు శిక్షణనిచ్చామని లేఖలో సారాంశం. సారయ్య ఆ లేఖను కేంద్ర కమిటీకి రాసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.అయితే ఈ లేఖ ఎప్పుడు రాశారనేదానిపై స్పష్టత లేదని తెలుస్తోంది. గతంలో కూడా బాలలను మావోయిస్టు పార్టీలో చేర్చుకొని శిక్షణతో పాటు వారికి ఆయుధాలను అందజేసి కరుడుగట్టిన మావోయిస్టులుగా తయారు చేశారని,వారిద్వారా మావోయిస్టు ప్రజా ఉద్యమం పేరుతో అజ్ఞాత దళాలను నెలకొల్పి వారిని పావుల్లా వాడుకొని వదిలేస్తున్నారని,విషయాన్ని ప్రజలు గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం

కోరుట్ల,జిల్లాలో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసినట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న ప్రక్క సమాచారంతో శుక్రవారం సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 22,920 రూపాయలు, 06 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# ఏపీ లిక్కర్ పాలసీలో కీలక ఆధారాలు

అనంతపురం, మార్చి 28

ఏపీ లిక్కర్ స్కాంపై కేంద్రం దృష్టి పెట్టింది. హోంమంత్రి అమిత్ షా ఫుల్ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఏపీలో లిక్కర్ స్కాం పై లోక్సభలో ప్రత్యేకంగా ప్రస్తావించారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు. మద్యం స్కాంతో వచ్చిన సొమ్మును విదేశాలకు తరలించారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అయితే అక్కడకు 24 గంటలు గడవకముందే ఆయన అమిత్ షా వద్ద ప్రత్యక్షమయ్యారు. పూర్తి ఆధారాలను కేంద్ర హోంమంత్రికి అందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆధారాలు పరిశీలించిన హోం మంత్రి తప్పకుండా చర్యలకు దిగుతామని చెప్పినట్లు సమాచారం. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇరకాటంలో పడినట్టే.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 90 వేల కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయి అని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఇందులో 18 వేల కోట్ల రూపాయలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పక్కదారి పట్టించినట్లు ఆరోపిస్తున్నారు టిడిపి నేతలు. మరో నాలుగు వేల కోట్ల రూపాయలు హైదరాబాద్ కు చెందిన సునీల్ రెడ్డి ద్వారా విదేశాలకు తరలించినట్లు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలను అమిత్ షా చేతిలో పెట్టారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.అప్పటి బేవరేజెస్ ఎండి వాసుదేవరెడ్డి, అటు తరువాత సునీల్ రెడ్డి ఏ విధంగా నగదును విదేశాలకు పంపారు పూర్తిస్థాయి ఆధారాలను సేకరించగలిగింది టిడిపి. అప్పట్లో ఎంపీ మిథున్ రెడ్డి డిస్టలరీలను తన అదుపులోకి తెచ్చుకున్నారని.. సుమారు 18 డిస్టలరీలను అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకున్నారని కూడా టిడిపి ఆధారాలు సేకరించగలిగింది. దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి పెడితే మరింత అవినీతి వెలుగు చూసే అవకాశం ఉందని లావు శ్రీకృష్ణదేవరాయలు అమిత్ షా దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఏపీలో మద్యం స్కాంపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అప్పటి సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను ఈడి అరెస్టు చేయగలిగింది. జైలులో పెట్టగలిగింది. అయితే అది సానుభూతి తెచ్చి పెడుతుందని కేజ్రీవాల్ భావించారు. కానీ అక్కడ ఢిల్లీలో బిజెపికి అనుకూల ఫలితాలు వచ్చాయి. ప్రజలు అవినీతి విషయంలో హర్షించరని.. అందుకే ఇప్పుడు ఏపీలో సైతం లిక్కర్ స్కాం విషయంలో ఈడి ఎంటర్ అయితే మరిన్ని సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది. అమిత్ షా సైతం ఈడిని ప్రయోగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. మరి ఎలాంటి ఆదేశాలు వస్తాయో చూడాలి ఈ కేసు విచారణలో.




జగన్ కు ఉచ్చు

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అప్పటివరకు ఉన్న ప్రైవేటు మద్యం దుకాణాలను రద్దు చేసింది జగన్ సర్కార్. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపింది. అయితే గత ఐదేళ్లగా నాసిరకం మద్యం సరఫరా జరిగింది. మిగతా ప్రాంతాల్లో కనిపించే ప్రీమియం మద్యం బ్రాండ్లు.. ఏపీలో కనిపించలేదు. అప్పటివరకు ఉన్న డిస్టలరీలను బెదిరించి వైయస్సార్ కాంగ్రెస్ నేతలు తమ స్వాధీనం చేసుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. మద్యం తయారీదారులు వారే.. సరఫరాదారులు కూడా వారే.. చివరకు మద్యం విక్రయించింది వారి మనుషులే. అందుకే ఆరేళ్లలో 32 వేల కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు లో అవకతవకలు జరిగాయి అన్నది కూటమి ప్రభుత్వ ఆరోపణ. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై కేసులు నమోదయ్యాయి. అరెస్టుల పర్వం కూడా కొనసాగింది.ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో జరిగిన లిక్కర్ స్కామ్ లలో ఆ రాష్ట్ర పాలిత ముఖ్యమంత్రులతో పాటు కీలక మంత్రులు అరెస్టయ్యారు. కొద్దిరోజుల పాటు జైల్లో గడిపారు. ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డివిషయంలో కూటమి అదే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. అందుకే లోక్సభ వేదికగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ సంచలన ఆరోపణలు చేశారు. సిబిఐతో పాటు ఈడి ఎంట్రీ కావాలని కోరారు. ముమ్మందు ఈ లిక్కర్ స్కాం విషయంలో సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది.

## ఏసీబీకి దొరికిన ఆరోగ్య శాఖ అధికారి

ఆదిలాబాద్

కొద్ది రోజుల క్రితం గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఓ మహిళకు అబార్షన్ చేసి ఆమె మృతికి కారకుడైన ఆర్ఎంపీ వైద్యుడి కేసులో సదరు వైద్యునికి మందులు అందించిన మెడికల్ షాప్ యజమానిని కేసు నుంచి తప్పించేందుకు లంచం డిమాండ్ చేసిన ఆరోగ్య శాఖ అధికారి రవి శంకర్ ఎసిబి అధికారులకు అడ్డంగా దొరికి పోయారు. సదరు అధికారి బాధితుడిని కేసు నుంచి తప్పించేందుకు లక్ష రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం బాధితుడు లంచం సొమ్ములో కొంతభాగం 30 వేల రూపాయలు ఇస్తుండగా ఎసిబి డిఎస్పీ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేసి నిందుతుడిని రెడ్ హ్యాండ్ గా పట్టుకొని లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## హోటళ్లు, స్వీట్ షాపుల్లో అధికారుల తనిఖీలు

ఆదిలాబాద్

ఆదిలాబాద్ లోని హోటల్స్, స్వీట్ షాపుల్లో అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక మామ్స్ కిచెన్లో తనిఖీ చేయగా షాక్ కు గురయ్యారు. కుళ్లిపోయిన మాంసంతో పాటు.. ఫ్రీజర్లలో పురుగులను గుర్తించారు. పారిశుద్ధ్యం పాటించడం లేదని ఆగ్రహించారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వీట్ హోం లో తనిఖీ చేసినప్పుడు పాత స్వీట్లను గుర్తించామని సానిటరీ ఇన్స్ పెక్టర్ నరేందర్ తెలిపారు.

## ఒకేసారి ఇద్దరికి తాళి కట్టిన యువకుడు

కొమురం భీమ్

ఒకే పెళ్లి మండపంలో ఒకేసారి ఇద్దరు అమ్మాయిల మెడలో తాళి కట్టాడు ఓ యువకుడు. అంతేకాదు, శుభలేఖలోనూ ఆ ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నట్లు అచ్చు వేయించాడు. 500 మంది అతిథుల సమక్షంలో ఆ ఇద్దరి మెడలో తాళి కట్టాడు. ఆ తర్వాత ఆ జంటను.. సారీ, .. ముగ్గురు కదా, జంట అనలేం.. ఆ భర్త భార్యలను అతిథులందరూ ఆశీర్వదించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో జరిగిన ఈ పెళ్లి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పెళ్లి ఫోటోలు, శుభలేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆ యువకుడు ఇద్దరు యువతులతోనూ ప్రేమలో పడటం.. ఆ విషయం తెలిసినా వారు ముగ్గురూ కలిసి జీవించడానికి నిర్ణయించుకోవడంతో ఈ వింత పెళ్లి జరిగింది. అలాగని ఆ యువకుడు ఏ కోటీశ్వరుడో, లక్షాధికారి కుమారుడో అనుకునేరూ.. ఒక సాధారణ రైతు కుటుంబం అతనిది...

## హై వే పై రైతుల ఆందోళన

నల్గొండ

తిప్పర్తి, మాడుగులపల్లి మండల కేంద్రాల్లో రైతులు రోడ్డుమీద ఆందోళన చేపట్టారు. ధాన్యం తెచ్చి రెండు వారాల అవుతున్నా ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. నార్కెట్పల్లి, అద్దంకి హైవేపై రైతులు ఆందోళన చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

# రైజింగ్ లో రియల్ రంగం

హైదరాబాద్, మార్చి 28,

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్ లోస్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు.కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు.అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయావన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు మాత్రమే ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్తిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్ లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయపరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు.

9 ప్లాట్ల వేలం రద్దు

హైదరాబాద్ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రమే అమ్ముడుపోయాయి.పశ్చిమ జోన్‌లో మొత్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు.ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

## నంద్యాలలో కొట్టుకున్న హిజ్రాలు బిక్షాటన విషయంలో హిజ్రాల వర్గాల మధ్య ఘర్షణ

నంద్యాల మార్చి 28

నంద్యాలలో బిక్షాటన విషయంలో రూరల్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల ముందే హిజ్రాలు కారంపొడి చల్లుకొని, రాళ్లతో దాడులకు పాల్పడి వీరంగం సృష్టించారు. బిక్షాటన విషయంలో పాణ్యం, నంద్యాలకు చెందిన హిజ్రాల వర్గాల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. నంద్యాలలో బిక్షాటన చేయడానికి పాణ్యం వర్గం ప్రయత్నిస్తుండగా, నంద్యాల వర్గం అడ్డుకుంటోంది. ఈ క్రమంలో రూరల్ పిఎస్ ముందు ఎదురుపడ్డ రెండు వర్గాలు, దీంతో ఇరువర్గీయులు ఒకరిపై ఒకరు కారంపొడి చల్లుకొని రాళ్లు రువ్వుకుని బీభత్సం సృష్టించారు. దీంతో టూ టౌన్ రూరల్ పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి వంద హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు.

## ఇంద్రకీలాద్రిలో భక్తుల కోసం వేసవి ఏర్పాట్లు

విజయవాడ మార్చి 28

ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం వేసవి సందర్భంగా పలు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తెలిపారు. రాజగోపురం ప్రాంగణం, ప్రాకార మండపం ప్రాంతం వంటి ప్రధాన ప్రాంతాలు, భక్తులు వేచి ఉండే ప్రదేశాల్లో చలువ పందిర్లు, ఎండ వేడిమికి భక్తుల కాళ్ళు కాలకుండా వైట్ కూలింగ్ పెయింట్ వేయించడం, ఇప్పటికే మంచి నీటి సరఫరా చలి వేంద్రాలు ప్రారంభం చేయగా,ఉగాది నుండి ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

## తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

### టిడిపి కోశాధికారి వి.నాగేశ్వరరావు

అరకులోయ మార్చి 28

అరకు నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులకు నియోజక వర్గ పార్లమెంట్ రాష్ట్ర స్థాయి నాయకులకు విన్నపం

నేడు తే 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఖచ్చితంగా పార్టీ జెండాను ఎగురవేయాలి. ఆరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు తెలిపారు అనంతరం నా తెలుగు కుటుంబం ప్రతిజ్ఞ చేయాలి. పార్టీ అధిష్టానం వీడియోని పంపడం జరుగుతుంది.

మండల పార్టీ అధ్యక్షులు మండల కేంద్రాల్లో ఖచ్చితంగా పార్టీ జెండాను ఎగురవేయాలి.గ్రామ పంచాయితీ నాయకులు ప్రతి గ్రామంలో/వార్డులో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రతి ఒక్కరూ నా తెలుగు కుటుంబం ప్రతిజ్ఞ చేయాలి.

## యువకుని ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం

పెద్దపల్లి మార్చి 28

ప్రేమికులుగా పెళ్లిపీటలు ఎక్కాలని కలలు కన్న ఓ యువకుడి ప్రాణం క్షణికావేశానికి బలైంది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఓ పరువు హత్య చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన ఓ యువతితో ప్రేమలో ఉన్నాడు. కానీ, వీరి కులాలు వేరు కావడంతో యువతి తండ్రి ఈ ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించాడు. తన హెచ్చరికలను పట్టించుకోకుం డా ప్రేమను కొనసాగించడంతో కోపోద్రిక్తుడైన తండ్రి ఘాతు కానికి ఒడిగట్టాడు. గురువారం రాత్రి పది గంటల ప్రాంతంలో గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయికు మార్ తన స్నేహితు లతో మాట్లాడుతుం డగా యువతి తండ్రి అక్కడికి చేరుకున్నాడు. ఒక్కసారిగా గొడ్డలితో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను సుల్తానాబా ద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి చికిత్స అందిస్తుం డగా ప్రాణాలు కోల్పోయాడు. హత్య జరిగిన రోజు సాయి కుమార్ పుట్టినరోజే కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనపై పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్యతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముగ్గురు పిల్లలకు విషం పెట్టి చంపిన తల్లి

సంగారెడ్డి మార్చి 28

అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఒకే కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ముగ్గురు పిల్లలకు తల్లి విషం పెట్టింది. దాంతో ముగ్గురు పిల్లలు మృతి చెకందారు. మృతులు సాయి కృష్ణ (12), మధు ప్రియ (10), గౌతం (8). తల్లి పాఠశాలలో టీచర్ గా పనిచేసి జీవనం సాగిస్తుంది. భర్త రామయ్య (50) వాటర్ ట్యాంక్ నడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాత్రి మూడు గంటల సమయంలో రజితకు అకస్మతిగా తీవ్రమైన కడుపునొప్పి వచ్చి బిగ్గరగా అరవడంతో వెంటనే పొరుగువారు వచ్చి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఇంట్లో పిల్లలను తనిఖీ చేయగా ముగ్గురు కూడా అప్పటికే మృతి చెంది ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ లో హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం.

హైదరాబాద్, మార్చి 28

రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అదే హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను కలిపే ఈ మోడల్.. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేస్తూ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతుంది. ఊంఓ ఫ్రేమ్‌వర్క్ కింద.. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం భరిస్తుంది. మిగిలిన 60 శాతంప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూరుస్తారు. దీనిలో మొత్తం 12 వేల కిలోమీటర్ల రోడ్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను ఉపయోగిస్తున్నారు.ఈ యాప్ ద్వారా రోడ్ల సమాచారాన్ని సేకరించి.. అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. వాహనదారులకు భారం లేకుండా, టోల్ ట్యాక్స్ లేకుండా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరగనున్నాయి. మొత్తం 12 వేల కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్లు, రెండో దశలో 4,600 కిలోమీటర్లు.. మూడో దశలో 2,800 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేస్తారు.మొదటి దశలో చేపట్టే రోడ్లను గుర్తించడానికి అధికారులు ఒక యాప్‌ను ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా రోడ్డు పొడవు, వెడల్పు, కల్వర్టులు, వంతెనలు,వాహనాల రాకపోకల సామర్థ్యం వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ఏ రోడ్లను అభివృద్ధి చేయాలో నిర్ణయిస్తారు.మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇక్కడ ఇలా 1,110 కి.మీ. రోడ్లను గుర్తించనున్నారు. జిల్లా కేంద్రం నుంచి రాజధాని వరకు నాలుగు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారాకూడా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇలాంటి 820 కి.మీ. రోడ్లను గుర్తించారు. వీటితో పాటు నేషనల్ హైవే, ముఖ్య జిల్లా రహదారుల, ఇతర జిల్లా రహదారులు లకు సంబంధించిన 10 వేల కిలోమీటర్లరోడ్లను కూడా అభివృద్ధి చేస్తారు.ఈ రోడ్లను అభివృద్ధి చేయడం వల్ల వాహనదారులపై ఎలాంటి భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'టోల్ ట్యాక్స్‌లను వసూలు చేసే ప్రసక్తే లేదు' అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. మొదటి దశ పనుల కోసం ప్రభుత్వం బడ్జెట్లో రూ.300 కోట్లను కేటాయించింది.

# 177 మంది రిటైర్డ్ అధికారులకు షాక్

హైదరాబాద్, మార్చి 28,

మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సహా రిటైర్డ్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. రిటైర్డ్ అయిపోయిన తర్వాత కూడా డ్యూటీలో కొనసాగుతున్న అధికారులను ప్రభుత్వం తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో మార్చి 31 నాటికి 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగించనున్నారు. వీరిలో హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి కూడా ఉన్నారు.హెచ్ఎండీఏ నుంచి 64 మంది రిటైర్ అయిన తర్వాత కూడా కొనసాగుతున్న అధికారులను టర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీలో 46, వాటర్ బోర్డులో 7 మందిని టెర్మినేట్ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉ అర్బన్ డెవలవ్‌మెంట్ ఆదేశాలిచ్చింది.మేయర్ గా పనిచేస్తున్న విజయ్ కృష్ణ, మేయర్ పేషన్‌లో పనిచేస్తున్న రాజు కుమార్‌ను కూడా టెర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరందర్నీ వెంటనే టాప్ ప్రయారిటీపై తొలగించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అధికారులు ఆదేశాలిచ్చారు. ఇందులో మెట్రో రైల్ ఎండీతో పాటు 28 మందిని సైతం అధికారులు తొలగించారు.2007లో హైదరాబాద్ మెట్రో రైల్ ఏర్పడినప్పటి నుంచి ఎన్వీఎస్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అంతకుముందు, ఆయన జీహెచ్ఎంసీ ట్రాఫిక్, రవాణా విభాగానికి అదనపు కమిషనర్‌గా కూడా పనిచేశారు. అధికారిగా తన సర్వీసును విడిచిపెట్టి రాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. పర్మినెంట్ ఎండీగా అయ్యారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆయన పదవీకాలం కొనసాగింది. వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్ సత్యనారాయణ, టీజీ జాయింట్ కలెక్టర్ ఎస్ సత్తయ్య, ఫార్ములా ఇ-రేస్ కేసులో పేరున్న హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే పదవుల నుంచి వైదొలిగారు... అన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,సచివాలయ విభాగాల ప్రధాన కార్యదర్శులు మార్చి 31 నాటికి రిటైర్మెంట్ తర్వాత పనిచేస్తున్న అన్ని రిటైర్డ్ ఉద్యోగుల సర్వీసులు, నియామకం, కాంట్రాక్ట్ లేదా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన, వేతనం, కార్పొరేషన్లు,బోర్డులు, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లోని అన్ని ప్రభుత్వ సంస్థలతో సహా సంబంధం లేకుండా తొలగించాలని ఆదేశించారు.ఈ రిటైర్డ్ అధికారులు ఇప్పటికీ అవసరమయ్యే విభాగాలు సంబంధిత అధికారి నుంచి తాజా ఉత్తర్వులను పొందవలసి ఉంటుంది. ఈ విషయంలో, డిప్యుటేషన్‌పై లేదా కాంట్రాక్ట్ లేదా సోర్సింగ్ ప్రాతిపదికన నియమించిన 177 మంది అధికారులను సర్వీసుల నుంచి తొలగించారు.వీరిలో హెచ్ఎండీఏలో పనిచేస్తున్న 63 మంది రిటైర్డ్ అధికారులు, జీహెచ్ఎంసీ నుంచి 45 మంది ఉన్నారు. ఇప్పటికీ రిటైర్డ్ అధికారులు లేదా ఉద్యోగుల సర్వీసులు అవసరమయ్యే విభాగాలు సంబంధిత అధికారి నుంచి అనుమతిని పొందాల్సి ఉంటుంది.

=============

# భూముల వేలం...రచ్చేంటీ...

హైదరాబాద్, మార్చి 28, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యూనివర్శిటీకి చెందిన భూములను వేలం వేయటమేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ భూమి యూనివర్శిటీకి చెందినదని? ఇక్కడ జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలున్నాయని ఆరోపిస్తున్నారు.ఓవైపు విద్యార్థుల ఆందోళన చేస్తుండగా? మరోవైపు ప్రభుత్వ స్పందన మరోలా ఉంది. ఆ భూములతో యూనివర్శిటీకి సంబంధం లేదని స్పష్టం చేస్తోంది. ఆ 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదే అని చెబుతోంది. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించామని అంటోంది. అసలు హెచ్ సీయూ భూముల వివాదమేంటి..? విద్యార్థుల ఆందోళనకు కారణాలేంటి..? వంటి వాటిపై అంశాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇక్కడ తెలుసుకోండి?

ఊఅజ భూముల వివాదం – ముఖ్యమైన విషయాలు:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో(కంచ గచ్చిబౌలి) 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేసేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే బిడ్డింగ్స్ కూడా దాఖలయ్యాయి.

400 ఎకరాల భూముల వేలాన్ని యూనివర్శిటీ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని? ఆ 400 ఎకరాలు యూనివర్శిటీకి చెందినవి చెబుతున్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో యూనివర్శిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి మొదట విశ్వవిద్యాలయానికి చెందినదని అని చెబుతున్నారు. వేలం

నిలిపివేయాలని విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కూడా లేఖ రాశారు.విశ్వవిద్యాలయం యొక్క విలువైన వనరులను దోచుకునేలా భూములను వేలం వేస్తున్నారు హెచ్ సీయూ విద్యార్థి జేఏసీ ఆరోపిస్తోంది. వీరికి పలువురు ప్రకృతి ప్రేమికులు కూడా మద్దతునిస్తున్నారు. అటవీ ప్రాంతాన్నిఅభివృద్ధి చేస్తే నగరానికి సమీపంలో కొలువైన జీవవైవిధ్యం అంతరించిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

హెచ్‌సీయూ భూముల చరిత్ర చూస్తే? ఈ యూనివర్శిటీని 1974లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో 2,300 ఎకరాల భూమిని కేటాయించారు. పలు విభాగాలకు కేటాయింపులు చేయగా.. ప్రస్తుతం 1800 ఎకరాల వరకు భూమి ఉందని లెక్కలు చెబుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం, యూనివర్శిటీ మధ్య ఉన్న భూవివాదానికి కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమి కేంద్రంగా ఉంది.

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(2003)లో 400 ఎకరాల భూమిని క్రీడా సౌకర్యాల అభివృద్ధి పేరిట ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఐఎంజీ ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు.నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలటంతో?. 2006లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేటాయింపును రద్దు చేసింది.

ఇదే విషయంపై ఐఎంజీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరగా? ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఐఎంజీ ఆశ్రయించింది. అక్కడ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది.

శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఈ 400 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించారు. ఈ భూమికి అటవీ శాఖకు ఏ సంబంధం లేదని ప్రభుత్వం ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ భూమిని ఇటీవలే టీజీఐఐసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చింది.ఈ భూమిని వేలానికి కూడా ఇటీవలే ప్రకటన జారీ కాగా.. బిడ్డింగ్స్ దాఖలయ్యాయి.

భూముల వేలాన్ని ఖండిస్తున్న విద్యార్థులు? ఆందోళన చేస్తున్నారు. అయితే ఈ ఆందోళనల నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. "25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు(ఐఎంజీ)గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం" అని చెప్పారు.రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఇదే విషయంపై స్పందించారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల భూమిలో బఫెలో లేక్, పికాక్ లేక్ వంటి ప్రకృతి ప్రదేశాలు లేవు. యూనివర్సిటీ భూములను తీసుకోవటం లేదని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని రెండు సరస్సులతో పాటు అక్కడి ప్రకృతిని కూడా రక్షిస్తామని చెప్పారు.

విద్యార్థుల ఆందోళనకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతు తెలిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులు.. మంగళవారం కేటీఆర్ ను కలిశారు. తమ ఉద్యమానికి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో?. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా మద్దతు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి?. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షా అధికారిని కాటేసిన పాము

పల్నాడు మార్చి 28

చిలకలూరిపేటలో పదో తరగతి పరీక్షల అధికారి పాముకాటుకు గురైయారు. వేద స్కూల్లో పరీక్షల చీఫ్ సూపరిటెండెంట్ విధులు నిర్వహిస్తున్న కరీముల్లాను పాము పరీక్షా హాలులోనే కాటేసింది. అయనను చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆర్థిక ఇబ్బందులతో పసికందును చంపేసిన కన్న తల్లి

రంగారెడ్డి మార్చి 28

ఆర్థిక ఇబ్బందులతో ఒక తల్లి తన 14 రోజుల పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపేసింది. మైలార్దేవ్ పల్లి ఆలీ నగర్లో హృదయ విదారక ఘటన జరగింది. పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపి ప్రమాదవశాత్తుగా క్రియేట్ చేసిన తల్లి విజ్జి. స్నానం చేసి వచ్చేసరికి బకెట్లో పసికందు పడిపోయిందని నాటకమాడింది. పోలీసులు తల్లే పసికందుని చంపినట్లుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలతోనే పసికందుని చంపినట్లుగా గుర్తించారు. భర్త మణికి రెండు కిడ్నీలు చెడిపోవడం.. కుటుంబ పోషణ భారంగా మారడంతో పసికందును హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. తమిళనాడుకు చెందిన దంపతులు మణి, విజ్జు .. పొట్ట చేతపట్టుకొని హైదరాబాద్ వచ్చారు.

## మోకిలా పీఎస్కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..

రంగారెడ్డి మార్చి 28

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శుక్రవారం నాడు మోకిలా పోలీసుల ముందు హజరయ్యారు. మోకిలాలో 114 ఎకరాల ల్యాండ్ కబ్జా కేసులో అయన హాజరయ్యారు. గతంలో ల్యాండ్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో జీవన్రెడ్డిపై కేసు నమోదు నమోదయింది. ముందస్తు బెయిల్తో పాటు అరెస్ట్ చేయొద్దంటూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణకు సహకరించాలని సుప్రీం ఆదేశం ఇవ్వడంతో అయన మోకిలా పీఎస్లో హాజరైయారు.

## రోడ్డున పడ్డ 300 ప్లాట్ ఓనర్లు

రంగారెడ్డి మార్చి 28

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల మున్సిపాలిటీ పరిధిలోని కమ్మ గుడా రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 241,242,244, 45 లో ఉన్న గుండ్ల రాజమ్మకు చెందిన సుమారు 60 ఎకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేస్ లో వుంది. కేసు పెండింగ్లో ఉండగానే కొంతమంది ఈ ల్యాండ్లో వెంచర్లు చేసి అమాయక ప్రజలకు అమ్మారు. దీనితో ఇప్పుడు కోర్టు 10 ఎకరాల తొమ్మిది గంటలకు ఫైనల్ డిక్రి ఆర్డర్ ఇచ్చింది. ,దీనితో సదరు భూమిలో ఉన్న సుమారు 300 మంది ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు రోడ్డున పడ్డారు. కోర్టు ఆర్డర్ తో 10 ఎకరాలలో ఉన్న ప్రీకాస్ట్ మరియు చిన్న చిన్న నిర్మాణాలను పూర్తిగా కూల్చి వేశారు ఆర్డర్ పొందిన భూ యజమానులు. ఐతే గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ప్లాట్లు కొనకూడదు అమ్మకూడదు అంటూ పలుమార్లు హెచ్చరించినప్పటికిని కొంతమంది బ్రోకర్లు మాయ మాటలు చెప్పి అమాయక ప్రజలను తక్కువ ధర ఆశ చూపించి వాళ్ళని మోసం చేశారని వారు అంటున్నారు. ప్రస్తుతం మాకు వచ్చిన కోర్టు ఆర్డర్ ప్రకారం మా ల్యాండ్ లో ఉన్న ఇల్లు కట్టుకున్న వారిని వదిలేసి మిగిలిన మిగతా ల్యాండ్ మాత్రం స్వాధీనం చేసుకుంటామని అన్నారు. కోర్టు ఆర్డర్ ప్రకారం మా భూమి మేము స్వాధీనం చేసుకుంటున్నట్లు సదరు భూ యజమానులు తెలిపారు...

## విద్యా మంత్రిని నియమించాలి

హైదరాబాద్

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, అయినా విద్యాశాఖ మంత్రిని ఇంకెప్పుడు నియమిస్తారని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ ప్రశ్నించారు.

ఏండ్లు గడుస్తున్నా పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్రం ఉందని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం అవ్వకుండా చూడటంలో సర్కార్ విఫలమైందని విమర్శలు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న మూసారంబాగ్ నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాలు భారీగా నిర్వహిస్తునట్లు తెలిపారు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోగ్రేటర్ ఇన్చార్జి ప్రవీణ్, నాయకులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధురాలి అనుమానస్పద మృతి

ఏలూరు మార్చి 28

ఏలూరు జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన శనాపతి రమణమ్మ అనే వృద్ధురాలి అనుమానాస్పద మృతి ఘటన తెలియగానే జిల్లా ఇన్చార్జి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, డీఎస్పీ శ్రావణ్ కుమార్, ఏలూరు వన్ టౌన్ సీఐ జి. సత్యనారాయణ, ఏలూరు టూ టౌన్ సీఐ వై.వి. రమణ, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ లను రంగంలోకి దించారు.

వివిధ కోణాల్లో దర్యాప్తు జరిపి, సంబంధిత సాక్ష్యాలను సేకరించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ప్రాథమిక విచారణలో కొన్ని కీలకమైన ఆధారాలు లభించాయి. మృతురాలి కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు స్థానికులతో పోలీసులు మాట్లాడి, మరింత సమాచారం సేకరిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తూ, నిజమైన కారణాన్ని వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్లుగా ఆయన వెల్లడించారు.

## డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు

హైదరాబాద్: మార్చి 28

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/ దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శు భాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉ పాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉ పాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్య , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలి

హైదరాబాద్ మార్చి 28

మంత్రివర్గ విస్తరణలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని బహుజన స్టూడెంట్ జాక్ చైర్మన్ వేల్పుల సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 32 లక్షలకు పైగా ఉన్నారని అన్నారు. మంత్రి వర్గ విస్తరణలో కనీసం రెండు మంత్రి పదవులు అయినా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగలు ఎంతగానో కృషి చేశారని అన్నారు. మాదిగలకు ఎంపీ టికెట్లలో, రాజకీయ వాటాలలో పూర్తిస్థాయిలో అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగ ఎమ్మెల్యేలు ఎంతోమంది అత్యున్నత స్థాయిలో ఉన్నారని అలాంటి వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఎవరికి వ్యతిరేకం కాదని జనాభా దామాషా ప్రకారం మా వాటా మేము అడుగుతున్నామన్నారు.

## ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిజం వుంటుంది ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్

తాను టూరిజం డెవలప్మెంట్ చేయాలని చేసిన మాటలను ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు వక్రీకరించారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం వల్ల టూరిజం ద్వారా నిధులు సమకూరుతాయని చెప్పానని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శు క్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని అన్నారు.

గతం కంటే సజావుగా అసెంబ్లీ జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయం కంటే సజావుగా అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. అందరికీ మాట్లాడే అవకాశం లభించింది. గతంలో మాట్లాడే వారిని మార్షల్స్ తో బయటకు పంపించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు... అందరికి అవకాశం ఇచ్చిన స్పీకర్ కు ధన్యవాదాలు.

బడ్జెట్ ఏమి కొత్తగా లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమి కొత్తగా లేదు.విద్య రంగానికి 14 శాతం నిధులు కేటాయించాలని అడిగాము... కానీ 8 శాతం మాత్రమే కేటాయించారు. నిధుల కొరత ఉందని కొన్ని రంగాలకే ప్రాధాన్యత ఇచ్చారు. గత ప్రభుత్వం అప్పులు చేసిందని సాకులు చెప్పడం కాకుండా... ఉన్న బడ్జెట్ ను ఎలా వినియోగించాలి అనే అంశంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. ఎక్కువ హామీలు ఇవ్వడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.రెండు లక్షల లోపు రుణమాఫీ అందరికి జరగడం లేదు. టెక్నికల్ సమస్యలు ఉన్నాయని అంటున్నారు...

# సంస్థ పరిరక్షణ- కార్మికుల సంక్షేమం కోసమే సమ్మె

### హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం

### సమస్యల పరిష్కారం దిశగా ఆలోచన చేయని యజమాన్యం




ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 28: ఆర్టిసి సంస్థ పరిరక్షణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆర్టీసి –జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం –ఆలోచన చేయడం లేదని సమస్యల పరిష్కారంలోనూ, హామీల అమలులోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం రీజియన్ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జేఏసి చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం లేదన్నారు. ఆధునిక సౌకర్యాలతో ఆర్టిసి అభివృద్ధి చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెంకన్న తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి –ఆర్టిసిని ప్రైవేటు పరం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఆర్టిసి కార్మికుల సమస్యలకు సంబంధించి కార్మిక శాఖను ఆశ్రయిస్తే రకరకాల కారణాలు చూపుతూ చర్చలు వాయిదా వేస్తున్నారని వెంకన్న తెలిపారు. ఏప్రిల్ ఒకటిన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడంతో పాటు కార్మికుల సమక్షంలోనే సమ్మె తేదీని ప్రకటిస్తామని వెంకన్న స్పష్టం చేశారు. కొందరు ఆర్టిసి కార్మిక నాయకులు కార్మికులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సిసిఎస్ బకాయిలు రూ.900 కోట్లు ఉన్నాయని పిఎఫ్ బకాయిలు రూ. 1250 కోట్లు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని వెంకన్న కోరారు. వేతన సవరణపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. యజమాన్య వైఖరి సరిగ్గా లేదని అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వెంకన్న తెలిపారు.

41వేల మంది భవితవ్యం ప్రశ్నార్థకం: థామస్ రెడ్డి

ప్రభుత్వ తీరుతో 41 వేల మంది ఆర్టిసి కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని జేఏసి కో చైర్మన్ థామస్ డ్డి – ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే స్పందించే నాధుడే లేడని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో థామస్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణ బస్సులకు తాము వ్యతిరేకం కాదని ఆ బస్సుల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ ప్రైవేటు సంస్థకు ఇవ్వడం నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోటి రూపాయల సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆర్టిసిలోకి కొత్త సర్వీసులు వచ్చినప్పుడు ఆర్టిసి సిబ్బందికి శిక్షణనిచ్చి నడిపించే వారని కానీ ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు ఏకంగా డిపోలనే దారాదత్తం చేస్తున్నారన్నారు. ఇదే జరిగితే భవిష్యత్తులో ఆర్టిసి –మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. మహాలక్ష్మితో ఆర్టిసి ఆదాయం పెరిగిందని ప్రయాణికుల సంఖ్యకు తగిన –రీతిలో సిబ్బంది నియామక –సమయంలో ఇబ్బందులు పడుతుందన్నారు. ఇదే కులపై వివిధ కేసులు ఉన్నాయని థామస్ రెడ్డి తెలిపారు. స్వార్థకార్య క సం చేసిన ప్రయత్నాలు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్టిసి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ప్రజాసేవే లక్ష్యంగా జరుగుతున్న సమ్మెకు యూనియన్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసి నాయకులు కెఎస్ పాల్ (ఎన్ఎంయు), యాదయ్య (బికెయు), సుద్దాల సురేష్ (కార్మిక పరిషత్)తో పాటు వివిధ సంఘాల నాయకులు పాటి అప్పారావు, నామ వీరభద్రం, పిల్లి –రమేష్, జీఎస్ రావు, యాదగిరి, జి. నారాయణ, ఎల్ ఆర్ రావు, అరుణ, వై. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ప్రభుత్వం ఇది..

### ప్రజలకు కొండంత అండగా నిలబడతాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ. 3 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**

**చెక్కుల పంపిణీతో కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం**

**ఆరు మండలాల లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పెద్ద ఎత్తున చెక్కుల పంపిణీ**

**ఉగాది, రంజాన్ పండగలకు ముందు చెక్కుల పంపిణీతో ఆనందంలో లబ్ధిదారులు**



రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని.. ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చుతూ ముందుకు సాగుతున్నామని ఇందులో ఇలాంటి సందేహం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలైన ఫరూక్ నగర్, కొత్తూరు కొందుర్గు చౌదరిగూడ కేశంపేట నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 24లక్షల 5 వేల రూపాయలను చెక్కులను స్వయంగా అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53, చౌదరిగూడ మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులు, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి మొత్తం 218 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కింద ప్రభుత్వం రూ. 2 కోట్ల 18 లక్షల 10 వేల 116 రూపాయల చెక్కులను అందజేసినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ ఒక్కరోజు అందజేసినట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు.

కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ సమావేశ మందిరం

వందలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందజేయడంతో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంతో పాటు మండల పరిషత్ సమావేశ మందిరం జనాలతో కిక్కిరిసిపోయింది. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలిరావడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఉగాది రంజాన్ పండుగలకు ముందు ప్రభుత్వం ద్వారా చెక్కులు అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పండగకు ముందు తమకు చెక్కులు అందజేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా తమను ఆదుకోవడం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆయా మండల పార్టీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహ యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, కే చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, గంగ్రాతి బాలరాజు గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, వై. యాదగిరి యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, జాంగారి రవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

## సమాజ అవసరాలు తీర్చేలా పరిశోధనలు జరగాలి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్ మార్చి 28

సమాజ అవసరాలు తీర్చేలా పరిశోధనలు జరగాలని ఉ స్మానియా విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫిజిక్స్ విభాగం "మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్ ఫర్ సొసైటల్ అప్లికేషన్" అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫిజిక్స్ విభాగం నిర్వహిస్తున్న ఈ సదస్సు విజయవంతం కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. పరిశోధన ఫలితాలు సాధారణ పౌరులు, ముఖ్యంగా గిరిజనులను అందాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విభిన్న విభాగాలు కలిసి పనిచేయటం అత్యంత ముఖ్యమని.. అప్పుడే చౌకగా నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఆరోగ్యం, వైమానిక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని... తద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని వివరించారు. ఓయూ ఫిజిక్స్ విభాగ నిర్వహిస్తున్న ఈ సదస్సును ఓ వేదికగా మలచుకుని అనేక పరిశోధనలకు సంబంధించిన చర్చ జరగాలని... మరిన్ని కొంగొత్త ఆలోచనలకు అంకురార్పణ జరగాలని ఆకాంక్షించారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ... పరిశోధనల్లో ఓయూ అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడుతోందని అన్నారు.

## నకిలీ కరాచీ గోరింటాకు స్వాధీనం

హైదరాబాద్

టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు టప్పాచబుత్ర పోలీసులు సంయుక్తంగా ఓ ఇంటిపై దాడి నిర్వహించి నకిలీ కరాచీ మెహందీ ని పట్టుకున్నారు. ×యాసీన్ మరియు మోసిన్ అనే ఇద్దరు వ్యక్తులు నటరాజ్ నగర్ లో గుట్టుచప్పుడు కాకుండా నకిలీ కరాచీ మెహందీ తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. సుమారు 70 కార్టన్ల మెహందీను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి ధర అక్షరాల ఐదు లక్షలు ఉంటుందని అంటున్నారు రంజాన్ పండుగ రానున్న సమయంలో ఈ నకిలీ మెహందీ ని మార్కెట్లో అమ్మడానికి తయారుచేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## బీమాతో ధీమా.... మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి.

కమాన్ పూర్: రామగిరి మండలంకల్వచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర్ నరేందర్ కుటుంబానికి 2 లక్షల రూపాలకు సంబంధించిన బీమా చెక్ ను నరేందర్ భార్య లత కి పెద్దపల్లి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరంమాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ... సహకారంతో 6నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ వారి సహకారం ప్రమాద బీమా గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా అందులో చంద్రశేఖర నరేందర్ కుటుంబ పరిస్థితి తెలిసి పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని స్వయంగా వారి ఇంటికి తీసుకెళ్లి ఇన్సూరెన్స్ కావలసిన డబ్బులను కూడా తనే కట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు రెండు నెలల క్రితం చంద్రశేఖర నరేందర్ మృతి చెందగా అట్టి ఇన్సూరెన్స్ కట్టినందుకు పోస్ట్ ఆఫీస్ ద్వారా 2లక్షల రూపాయలు బీమా పొందడం జరిగింది. ప్రస్తుతం రోజులలో అందరు కూడా అతి తక్కువ ప్రీమియంతో పోస్ట్ ఆఫీస్ లో బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు తర్వాత లత మాట్లాడుతూ మా స్వగ్రామం కల్వచర్ల కాకపోయినప్పటికీ మా యొక్క కుటుంబ పరిస్థితి తెలుసుకొని లయన్స్ క్లబ్,సింగరేణి యువ బలగం, ఓ సి పీ టు రిలే ఏ కార్మికుల మిత్ర బృందం ద్వారా నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయం చేపించడం జరిగింది అంతేకాకుండా పోస్ట్ ఆఫీస్ బీమా చేపించి ఈరోజు 2లక్షల రూపాయలు ఇప్పించిన గంట వెంకటరమణ రెడ్డి గారికి మరియు పోస్ట్ ఆఫీస్ వారికి జీవితాంతం రుణపడి ఉంటాను అని తెలిపారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ పేద వారికి అందుబాటులో అతి తక్కువ ప్రీమియం తో బీమా సౌకర్యాన్ని పోస్ట్ ఆఫీస్ ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నారు. అదగాగానే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఈరోజు ఒక కుటుంబానికి ఆసరాగా నిలిచిన పోస్ట్ ఆఫీస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట పద్మ,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శర్మ మారుతి యాదవ్ ,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సెంటినరీ కాలనీ ఎస్ పి ఓ శివ, కల్వచర్ల పోస్ట్ మాస్టర్ నికిత మరియు బూడిద రాజేందర్, దేవులపల్లి శంకర్ , బుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట లో సిపిఐ ప్రచార కార్యక్రమం

నరసరావుపేట, దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం 6 వ రోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా నరసరావుపేట 20వ వార్డులో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుభారాలుమోపుతూ విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని అన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరాలు సేవ భావాన్ని పెంపొందిస్తాయి:చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీధర్ రెడ్డి

కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):ఎన్ ఎస్ ఎస్ శిబిరాలు సేవాభావాన్ని పెంపొందిస్తాయని గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరానికి హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా మీరు ఎన్నిక కావడం సంతోషకరమని శిబిరాలు సేవాభావాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. విద్యార్థులు సమాజంపై సంపూర్ణ అవగాహన కలుగుతుందని అన్నారు. నేటి విద్యార్థి యువత. దేశభక్తిని అలవర్చుకొని పాశ్చాత్య సాంస్కృతిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు సమాజంలో మంచి చెడులల్లో భాగస్వామ్యం కావాలని డ్రగ్స్ కి మత్తు పదార్థాలకి యువత దూరంగా ఉండాలని కోరారు. భారతదేశానికి యువత వెన్నుముక అని సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే స్వభావం అలవర్చుకోవాలని అన్నారు యువత మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. తదనంతరం కళాశాల విద్యార్థులు గవ్వ వంశీధర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెన్నమల్ల చైతన్య, అధ్యాపకులు




సత్యనారాయణ. తిరుపతిరెడ్డి. అరుణ్ అనిల్ శ్రీకర్ విద్యార్థి నాయకుడు సముద్రాల ఓంకార్. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు కోతలు.. తర్వాత ఎగవేతలు

### మోసాల పునాదిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది

### రైతుదీక్షలో బిజెపి నేతలు కొండపల్లి, గంగాడి ఆరోపణ



కరీంనగర్, మార్చి 28(బారతశక్తి):రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని , రైతు రుణమాఫీ , ఫసల్ బీమా యోజన అమలు , రైతు భరోసా , అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ముందు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి , ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాంగాన్ని గోస పెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణమాఫీ చేయలేదన 70% మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలియజేయాలని, ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కూడా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు రూ. 15వేలు ఇస్తామని , నేడు అధికారంలోకి వచ్చాక 12 వేలు ఇస్తామని మాట మార్చిందన్నారు. రైతు భరోసా నేటికీ చాలామంది రైతులకు రైతు పెట్టుబడి సాయం అందలేదని , కాలయాపనతో రైతులను తీవ్ర ఇబ్బంది గురిచేస్తుందన్నారు. అలాగే రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని నేటికీ ఎంతమంది రైతు కూలీలకు సహాయం అందించారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో మేల్కొని, నేడు కేవలం ఒక సన్న వడ్లకే బోనస్ ఇస్తామని , ఆ అంశాన్ని పూర్తిగా బోగస్ ప్రక్రియగా మార్చిందన్నారు. రైతులకు తక్షణం బోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎండలు మండిపోతుండడంతో, పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడడంతో రైతుల పంటలు ఎండిపోయి, నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. అకాల వర్షాలు , వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదా...? రైతులను ఆదుకునే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. కేంద్రం సాయం రైతులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన లేదు, పంటల బీమా లేదు, రైతు బీమా అందడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 2320 కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులకు అండగా నిలుస్తుంది, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉందన్నారు . క్వింటాలుకు కనీస, మద్దతు ధరతో పాటు హమాలీ చార్జెస్, ట్రాన్స్పోర్ట్ చార్జెలు, ఐకెపి సెంటర్లు, రైతు సంఘాలు , మార్కెట్ యార్డులకు కమిషన్, గోడౌన్ చార్జీలు, ప్రభుత్వ అధికారులకు చార్జీలు, వడ్ల బస్తాలకు, గన్ని బ్యాగులకు, సూతిల్ దారానికి అయ్యే ప్రతి పైసా కేంద్రమే భరిస్తుందన్నారు. పంటను సక్రమంగా కొనుగోలు చేయాల్సిన అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల సమయంలో అనేక ఆంక్షలు, కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతూ , నష్టపెడుతుందన్నారు. రైతుల సమస్యల ను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని, దొందు దొందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి , కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర నాయకులు బాస సత్యనారాయణ, గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు , బొంతల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి, చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్ , కటకం లోకేష్ , ఏన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్దుల్ మజీద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని యువతీ యువకులందరికీ మేలు కలిగే విధంగా దాదాపు 6000 కోట్ల రూపాయలు కేటాయించి రాజీవ్ యువ వికాసం రూపొందించారని ఆయన తెలియజేశారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, అదేవిధంగా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఆయన తెలియజేశారు. 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు ఇస్తారని స్కీమును బట్టి 60శాతం నుండి 90శాతం వరకు సబ్సిడీ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్ నిరుద్యోగ యువకులకు కోరారు.

## జర్నలిస్టుల రైల్వేపాస్ ల పునరుద్ధరణ ను ప్రస్తావించిన ఎంపీ వద్దిరాజు,సానుకూలంగా స్పందించిన రైల్వేమంత్రి అశ్వనీవైష్ణవ్

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 28:పార్లమెంటులో దీనిపై ఇరువురు జర్నలిస్టుల రైల్వే పాస్ ల విషయాన్ని తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రస్తావించారు. ఆ వెంటనే రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సైతం వినతి పత్రం అందజేశారు. గతంలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేలో 50% రాయితీపై ప్రయాణించే సౌకర్యం ఉండేదని, దానిని కోవిడ్ లాక్ డౌన్ సందర్భంగా నిలిపివేశారని తెలిపారు. తిరిగి రైలు రాయితీని పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు. రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం, సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అలాగే, రాజ్యసభలో



మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు

### ప్రజలకు, పాత్రికేయులకు తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/డైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు సంవత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/డైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం





కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):వచ్చే నెలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పలు ప్రజాసంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ వచ్చే నెల 5న బాబు జగ్జీవన్ రావ్ జయంతి, 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, ఉత్సవ కమిటీ సభ్యులు జయంతి ఉత్సవాలపై తమ సలహాలను, సూచనలను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని, ప్రజాసేవలో ఉన్నవారికి అవార్డులు ఇవ్వాలని పలువురు సంఘాల నేతలు అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సభ్యుల సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ అధికారి తిరుపతి నాయక్, ప్రజా సంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న సూడ చైర్మన్



కరీంనగర్, మార్చి28 (భారత శక్తి):ఢిల్లీలోని ఇందిరా భవన్ లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో కరిమంగర్ సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆయనతో పాటు ఎంపి,ఎమ్మెల్యే లు, జిల్లా కాంగ్రెస్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు హాజయారయ్యారు.

# నగర పాలక సంస్థ బడ్జెట్ రూ.443 కోట్లకు ఆమోదం

## -నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -సొంత ఆదాయాన్ని పెంచుకోవాలి

## -కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి





కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.443 కోట్లకు నగర పాలక సంస్థ (బల్దియా) ఆమోదం తెలిపిందనీ, అధికారులు నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బడ్జెట్ సమావేశంలో రూ.443 కోట్ల 98లక్షల 80వేల లకు ఆమోదం తెలిపారని కలెక్టర్ చెప్పారు. గురువారం సాయంత్రం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ తో పాటు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో సమావేశం మందిరంలో అన్ని విభాగాల అధికారులతో నిర్వహించని సమావేశంలో బడ్జెట్ ఆదాయ వ్యయాల అంచనా నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. పురపాలక చట్టం ప్రకారంగా నగర పాలక ఆదాయం నుంచి అవుట్సోర్సింగ్ ఉద్యోగ జీతాలు, పారిశుధ్య నిర్వహణ, రుణవాయిదాల చెల్లింపులు కేటాయించారు. ఆదాయ మార్గాలకు, ఖర్చు తగ్గింపునకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం వారీగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపు, ఖర్చు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ దుకాణదారులు, వ్యాపారస్తులందరూ మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా తీసుకునేలా చూడాలని అన్నారు. సొంత ఆదాయం పై అధికార్లు, సిబ్బంది ధృష్టి సారించాలని తెలిపారు.నగరంలోని పలు జంక్షన్ల అభివృద్ధికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నగరంలో పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలు, హోర్డింగ్ ల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున దరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని, ఫీజు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నగరంలోని పలు హొటళ్లు, ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఆహార నాణ్యత పాటించని ఆహార తయారీ కేంద్రాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్పేయ్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్లు స్వరూపారాణి, ఖాదర్, మోహినుద్దీన్, సూపరింటెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు వేణు, బషీర్, ఈఈలు యాదగిరి, సంజయ్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా యూ.డి.ఐ.డి కార్డులు

## వైద్య పరీక్షల విభాగంలో దివ్యాంగులకు వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, మార్చి 28(భారత శక్తి)దివ్యాంగులకు జారీ చేయనున్న యు.డి.ఐ.డి కార్డుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యు.డి.ఐ.డి కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు.డి.ఐ.డి కార్డుల జారీలో భాగంగా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలని అన్నారు. ర్యాంపు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.

ఇక్కడ అవసరమైన మిషనరీ టెక్నీషియన్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వాళ్లు యూ.డి.ఐ.డి కార్డుకు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. వైద్య పరీక్షలకు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు. సదరం లేకుండా ఉండి కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే ఆన్లైన్లో లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చుని సూచించారు. వారికి నిర్దిష్ట సమయం, తేదీ రోజున వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. వైద్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్ జారీ కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల ఆగడాలకు మూకుతాడు

## వరుస దాడులతో ఉ

## క్కిరిబిక్కిరి అవుతున్న

## యజమాన్యం





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్, మార్చి 28: నిర్మల్ జిల్లా కేంద్రంలో అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లుల లో పక్కా సమాచారంతో సీఎం రైస్ మిల్లర్ల యాజమాన్యం పై కేసులు నమోదు, నిర్మల్ జిల్లా లో రైస్ మిల్లర్లపై ఎన్ఫోర్స్మెంట్ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వంలో కొందరు సిఎంఆర్ రైస్ వ్యవహారంలో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు మూడు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ చౌహన్ దూకుడు పెంచారని సమాచారం ఊపందుకుంది. గత ప్రభుత్వ హయాంలో బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ వివరాలు సేకరించి అంచనా సొమ్మును రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్ల యజమాన్యంపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో రెచ్చిపోయిన రైస్ మిల్ యజమాన్యం ఇప్పుడు అయోమయంలో ఉండటం నిస్సహాయ స్థితిలో అధికార పార్టీ ప్రతినిధులను ఆశ్రయించడం వారు కూడా ఎలాంటి సహాయం చేయకపోవడంతో రైస్ మిల్లర్ల యజమాన్యం కు కఠిన శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని న్యాయ నిపుణులు అంటున్నారు.

పలుచోట్ల రైస్ మిల్లర్ల యజమాన్యంతో కుమ్మక్కై నిర్మల్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు రైస్ మిల్లర్లకు సహకరించి ఇంతటి సొమ్ము బాకీ పడడానికి కారణం అయ్యారా...? అనే ప్రశ్న నిర్మల్ జిల్లాలో లేవనెత్తుతున్నారు. సామాన్య జనాలకు అందించాల్సిన బియ్యం ఇలా పక్కదారి పట్టడం ఈ కుంభకోణం ద్వారా లక్షలకు కోట్లకు రైస్ మిల్లర్ల యజమాన్యం పడగలెత్తడంతో పౌరసరఫరాల అధికారుల పనితీరు పైన కూడా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామాలు రాబోయే రెండు మూడు వారాల్లో నిర్మల్ జిల్లాలో కలకలం సృష్టించబోతున్నాయి. రైస్ మిల్లర్ల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు అధికారులు సన్నదమవుతున్నారని విశ్వసనీయ సమాచారం.

# భైంసా వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28: నిర్మల్ జిల్లా భైంసాలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం సిద్ధం చేస్తున్న వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ నిర్మల్ జిల్లా భైంసా లో ముస్లింలు శాంతియుత నిరసనలు తెలిపారు. జమాతే ఉల్మాయే హింద్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.

పవిత్రరంజాన్ మాసం చివరి శుక్రవారం చేతులకు నల్ల గుడ్డలు కట్టుకొని శాంతియుత పద్ధతులలో నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. ఓవైసీ నగర్ మక్కా మస్జీద్ వద్ద కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

# సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ, లోప పోషణ తగ్గుముఖం డుతున్న చిన్నారుల సంఖ్య : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన బరువు ఉండడం వంటి అంశాలను తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టిఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

# నేటి యువతే దేశానికి విలువైన సంపద


## రక్తదానం మహోన్నత కార్యం..అన్ని దానాల్లో కేల్లా గొప్పదానం రక్తదానం: మాజీ మేయర్ సునీల్ రావు.





కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1 డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిరం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చున్నారు . ప్రధానంగా సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చున్నారు . రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఏస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు పాల్గొన్నారు

# ట్రాఫిక్ వల్ల మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి : భైంసా ఏ ఎస్పి అవినాష్ కుమార్.





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28:నిర్మల్ జిల్లా భైంసాలో ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది.

రాత్రి వేళల్లో హొటళ్లలో , దాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే గురువారం రోజు రాత్రి డాబా లాపై భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ పట్టణ సీఐ గోపీనాథ్ తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది.

అదేవిధంగా ఈ రోజు అవినాష్ కుమార్ నేతృత్వంలో భైంసా పట్టణ శివారులో పార్డి బైపాస్ దగ్గర మరియు పట్టణములోని రోడ్డుపై గల హొటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు.




# అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా.. లఖ్‌నవూ ఓనర్ రియాక్షన్ వైరల్

అదే ప్రత్యర్థి.. సంవత్సరం కిందట ఘోర ఓటమి. ఇప్పుడు అద్భుత విజయం. అప్పుడు ఆ ఫ్రాంచైజీ ఓనర్ వ్యవహరించిన తీరు.. ఇప్పటి రియాక్షన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఇంతకీ ఆ జట్టు ఏంటనేది ఇప్పటికే అర్థమై ఉంటుంది కదా.. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ( ఈ టీమ్‌కు యజమాని సంజీవ్ గొయెంకా. అసలు ఇప్పుడు ఏమైంది? గత సంవత్సరం ఏం జరిగిందంటే?

తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ను ఉప్పల్ మైదానంలోనే చిత్తు చేసిన లఖ్‌నవూ పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. భారీ హిట్టింగ్ చేసే ఎస్ఆర్‌హెచ్‌ను బౌలింగ్‌లో అడ్డుకొన్న లఖ్‌నవూ.. బ్యాటింగ్‌లోనూ దూకుడుగా ఆడి అలవోకగా గెలిచింది. దీంతో మ్యాచ్ అనంతరం కెప్టెన్ రిషభ్ పంత్‌ను ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గొయెంకా గట్టిగా హగ్ చేసుకొని సంతోషం వ్యక్తంచేశారు. మ్యాచ్ జరుగుతున్నంతసేపు జట్టును ఉత్సాహపరచడం గమనార్హం. అంతకుముందు తొలి మ్యాచ్‌లో దిల్లీ చేతిలో ఓటమి పాలైనప్పుడూ లఖ్‌నవూ ఆటగాళ్లలో నైరాశ్యం పోగొట్టేందుకూ ప్రయత్నించారు. డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్లతో సంభాషించారు. రూ.27 కోట్లను వెచ్చించి సొంతం చేసుకున్న రిషభ్ పంత్ మొదటి మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. అటు సారథిగానూ గెలిచే సమయంలో పొరపాటు నిర్ణయాలతో దిల్లీ చేతిలో ఓటమికి కారణమయ్యాడు. దీంతో గతేడాది మాదిరిగా కేఎల్ రాహుల్‌తో సంభాషించినట్లే ఈసారి కూడా పంత్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తారని అంతా ఊహించారు. అందుకు భిన్నంగా స్పందించడం గమనార్హం. అయినా సరే, పంత్‌ను ఒక్కమాట అనకుండా ప్రోత్సహించారు. ఇప్పుడిదే వర్కౌట్ అయింది. డేంజరస్ బ్యాటింగ్ లైనప్ కలిగిన సన్‌రైజర్స్‌ను లఖ్‌నవూ బౌలర్లు సమర్థంగా కట్టడి చేశారు. ఆ ఉత్సాహంతో బ్యాటింగ్‌లోనూ రాణించి విజయం సాధించింది.

కేఎల్ రాహుల్‌తో..

గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 166 పరుగుల టార్గెట్‌ను కాపాడుకోవడంలో లఖ్‌నవూ ఘోరంగా విఫలమైంది. అప్పటి కెప్టెన్ కేఎల్ రాహుల్ నిర్ణయాలు కూడా సన్‌రైజర్స్‌ను అడ్డుకోలేకపోయాయి. కేవలం 9.4 ఓవర్లలోనే ఎస్ఆర్‌హెచ్ ఛేదించి గెలిచింది. మ్యాచ్ అనంతరం కేఎల్‌తో సంజీవ్ సీరియస్‌గా జరిగిన సంభాషణ అప్పుడు వైరల్‌గా మారింది. కెప్టెన్‌తో ఇలాగేనా మాట్లాడేది అంటూ కామెంట్లూ వచ్చాయి. ఆ తర్వాత కేఎల్ రాహుల్ జట్టును వీడే పరిస్థితి తీసుకొచ్చింది.

# 2025: భువీ 'డాట్స్'.. ఐపీఎల్‌లో ఈ రికార్డు బద్దలవుతుందా? - 4




టీ20ల్లో బౌలర్లపై బ్యాటర్లదే ఆధిపత్యమని తెలుసు కదా.. గత ఐపీఎల్ సీజన్‌లో 250ం స్కోర్లు అలవోకగా వచ్చేశాయి. ప్రస్తుతం 18వ ఎడిషన్ నడుస్తోంది. ఇప్పటికే మూడు జట్లు 230ం స్కోర్లను నమోదు చేశాయి. బ్యాటింగ్ హవా కొనసాగుతోన్న ఐపీఎల్‌లో.. భువనేశ్వర్ కుమార్ మాత్రం అద్భుతమైన ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటికీ అతడిదే ఈ ఘనత. మరి అదేంటి? దానిని ఎవరైనా అధిగమించే అవకాశం ఉందా?

పొట్టి ఫార్మాట్‌లో డాట్ బాల్స్ (పరుగులేమీ ఇవ్వకుండా బంతి వేయడం) చాలా కష్టం. ప్రతి బంతిని బాదడంతోపాటు కనీసం సింగిల్ అయినా తీద్దామని బ్యాటర్లు భావిస్తారు. కానీ, వెటరన్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ మాత్రం 176 మ్యాచుల్లో 1,670 డాట్స్ వేశాడు. అంటే 704 ఓవర్లలో 278 ఓవర్లు పరుగులు ఇవ్వలేదని అర్థం. ఐపీఎల్‌లో ఇప్పటి వరకు భువీ 181 వికెట్లు తీశాడు. మొత్తం 14 మెయిడిన్లు సంధించాడు.

భువనేశ్వర్ రికార్డును అధిగమించాలంటే కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంది. భువనేశ్వర్ కుమార్ కూడా ఆర్సీబీ తరఫున ఐపీఎల్ 2025 సీజన్ బరిలోకి దిగడంతో అతడి రికార్డుకు ఇప్పట్లో ఢోకా ఉండదనేది క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. భువీ తర్వాత కేకేఆర్ ఆటగాడు సునీల్ నరైన్ (1,610 బంతులు), రవిచంద్రన్ అశ్విన్ (1,572 బంతులు) మాత్రమే కాస్త చేరువగా ఉన్నారు.

# రోహిత్ ఇంగ్లాండ్‌కు వెళ్లడా..?

ముంబయి: పేలవ ఫామ్ కారణంగా ఆస్ట్రేలియా పర్యటనలో ఆఖరి టెస్టు తుది జట్టు నుంచి వైదొలిగాడు టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టుల్లో ఇక అతడి కెరీర్ ముగిసినట్లే అనిపించింది అప్పుడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును ముందుండి నడిపించాక.. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో తలపడే భారత జట్టుకు రోహితే కెప్టెన్ అని వార్తలొచ్చాయి. అయితే ఆ టెస్టు సిరీస్ ఆడేందుకు రోహిత్ సుముఖంగా లేడని, ఈ విషయాన్ని సెలక్టర్లకు ఇప్పటికే స్పష్టం చేశాడని సమాచారం. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన రోహిత్ కేవలం 31 పరుగులే చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు జట్టులో కొనసాగనున్నాడు. 45 రోజుల ఇంగ్లాండ్ పర్యటన జూన్ 20న హెడింగ్లీలో ఆరంభమయ్యే టెస్టుతో మొదలవుతుంది. అంతకుముందు మే, జూన్‌లో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడేందుకు భారత-ఎ జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. టెస్టు సిరీస్ సన్నాహకాల్లో భాగంగా నిర్వహించనున్న ఈ రెండు మ్యాచ్‌ల కోసం భారత టెస్టు జట్టులోని ప్రధాన ఆటగాళ్లు వెళ్లనున్నారని సమాచరం.

రోహిత్, కోహ్లి ఎ ప్లస్ నుంచి ఎలోకి!

బీసీసీఐ త్వరలో ప్రకటించబోయే సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాతో స్టార్ క్రికెటర్లు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి (, రవీంద్ర జడేజా ఎ ప్లస్ నుంచి ఎ జాబితాలోకి వచ్చే అవకాశాలున్నాయి. ఈ ముగ్గురు ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకడమే కారణం. మూడు ఫార్మాట్లలో దేశానికి ప్రాతినిథ్యం వహించే ప్లేయర్లకే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఎ ప్లస్ జాబితాలో చోటు దక్కుతుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈనెల 29న గవాహటిలో సమావేశం కానుంది. జూన్‌లో ఆరంభమయ్యే ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేయడంతో పాటు ఈ ఏడాది పురుషుల సెంట్రల్ కాంట్రాక్ట్ వివరాలను కూడా వెల్లడించే అవకాశం ఉంది. బీసీసీఐ క్రమశిక్షణ చర్యలకు గురై కాంట్రాక్ట్ పోగొట్టుకున్న స్టార్ ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ పేర్లు కూడా పరిశీలనకు రానున్నాయి. శ్రేయస్ పేరు చేర్చడం దాదాపు ఖాయం. ఇషాన్ గురించి సెలక్టర్లు చర్చించబోతున్నారు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన శ్రేయస్.. తాజాగా టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు.

# 'ఈడెన్ గార్డెన్స్' పిచ్ వివాదం.. క్యూరేటర్ యూటర్న్



ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు షాక్ ఇచ్చింది. అయితే, ఇక్కడే 'పిచ్' వివాదం మొదలైంది. తాను అడిగినట్లు పిచ్‌ను తయారుచేయలేదని క్యూరేటర్‌ను ఉద్దేశించి కేకేఆర్ సారథి అజింక్య రహానె ( చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దానిపై స్పందిస్తూ పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ "ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఫ్రాంచైజీలకు పిచ్‌ను ఫలానావిధంగా తయారుచేయాలని చెప్పే హక్కు లేదు. అయినా నేను బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఇదే కొనసాగుతోంది. భవిష్యత్తులోనూ మారే అవకాశం లేదు. ఆర్సీబీ స్పిన్నర్లు వికెట్లు తీయగలిగినప్పుడు కేకేఆర్ స్పిన్నర్లు ఎందుకు చేయలేకపోయారు? కృనాల్ మూడు వికెట్లు తీశాడు" అని వ్యాఖ్యానించాడు. దీంతో అతడిపై తీవ్రస్థాయిలో విమర్శలు రాగా, గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై యూటర్న్ తీసుకున్నాడు. తానెప్పుడూ కేకేఆర్ నుంచి వచ్చిన విజ్ఞప్తులను తిరస్కరించలేదని తెలిపాడు.

"తొలి మ్యాచ్‌కు సంబంధించి ఏ అధికారి లేదా ప్లేయర్ నన్ను సంప్రదించలేదు. ప్రాక్టీస్ సమయంలో కోచ్ మాత్రమే నాతో మాట్లాడారు. పిచ్ ఎలా స్పందిస్తుందని అడిగారు. దానికి సమాధానంగా 'పిచ్ టర్న్ అవుతుంది. అదే సమయంలో బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది' అని చెప్పా. నేనెప్పుడూ కేకేఆర్ నుంచి వచ్చే వాటిని తిరస్కరించలేదు. సుదీర్ఘకాలంగా నాకు మంచి అనుబంధం ఉంది. బీసీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారమే పిచ్‌ను తయారుచేశా. నాపై ఆరోపణలు చేసే వారి సంగతి పట్టించుకోను'' అని ముఖర్జీ వెల్లడించారు.

అంతకుముందు రహానె ఏమన్నాడంటే?

బెంగళూరుతో మ్యాచ్ అనంతరం రహానె మాట్లాడుతూ.. ''పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందని ఆశించాం. కానీ, అలా జరగలేదు. మ్యాచ్‌కు ముందు ఒకటిన్నర రోజుల పాటు కవర్స్‌తో కప్పి ఉంది. మా జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. ఎలాంటి వికెట్‌పైనైనా అత్యుత్తమంగా బంతు లేయగలరు" అని రహానె తెలిపాడు.

అక్కడినుంచి వెళ్లిపోండి: సైమన్ డౌల్

"సొంత మైదానాల్లో అనుకూలంగా పిచ్‌ను తయారుచేయించుకోలేకపోతే ఇంకెందుకు? వారు స్టేడియాలకు సంబంధించి ఫీజులను కడుతున్నారు. కానీ, హోం టీమ్ అడిగింది క్యూరేటర్ చేయకపోతే ఎలా? అలాంటప్పుడు ఫ్రాంచైజీని వేరే మైదానానికి మార్చేసుకుంటే సరిపోతుంది. అతడి బాధ్యత పిచ్‌ను తయారుచేయడమే. మ్యాచ్‌పై అభిప్రాయాలను వెల్లడించడానికి కాదు అతడికి పే చేస్తుంది" అని కివీస్ మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సైమన్ డౌల్ వ్యాఖ్యానించాడు.




# 'ఆర్సీబీ' నాటి సంబరాలకు 'సీఎస్కే' నేడు బదులు తీర్చుకొనేనా?

ఐపీఎల్ ( 2025లో ఆసక్తికర సమరానికి రంగం సిద్ధమైంది. ఐపీఎల్‌లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య చెపాక్ వేదికగా నేడు (మార్చి 28) మ్యాచ్ జరగనుంది. క్రికెట్ మైదానంలో దిగ్గజ ఆటగాళ్లు ఎంఎస్ ధోనీ , విరాట్ కోహ్లీ ( ప్రత్యర్థులుగా తలపడనున్న ఈ మ్యాచ్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇరుజట్ల బలాలు, బలహీనతలు ఏంటి? రెండు జట్ల మధ్య జరిగిన చివరి మ్యాచ్‌లో ఏం జరిగిందో తెలుసుకుందాం.

ఆర్సీబీ.. ఆరంభ సీజన్‌లో తప్ప

ఈ సీజన్‌లో సీఎస్కే ( ఆర్సీబీ ఇప్పటికే చెరో మ్యాచ్ ఆడి విజయం సాధించాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతాను ఓడించి బెంగళూరు (%=శీఎఖశ్రీ జష్ట్రుశ్రీశ్రీవఅస్త్రవతీం దీవఅస్త్రుశ్రీబతీబ%) జోష్‌లో ఉండగా.. బలమైన ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించి చెన్నై ఆత్మవిశ్వాసంతో ఉంది. ఐపీఎల్‌లో బెంగళూరుపై సీఎస్కేకు తిరుగులేని రికార్డు ఉంది. రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 33 మ్యాచ్‌లు జరగ్గా.. చెన్నై ఏకంగా 21 మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగరవేసింది. ఆర్సీబీ కేవలం 11 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. మరో విశేషం ఏంటంటే చెపాక్‌లో ఆర్సీబీ గత 17 ఏళ్లలో ఒక్క మ్యాచ్‌లోనూ నెగ్గలేదు. ఐపీఎల్ ఆరంభ సీజన్‌లో తప్ప తర్వాత జరిగిన ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆతిథ్య జట్టే విజయం సాధించింది.

చెపాక్ పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుంది. దీంతో ఈ మైదానంలో భారీ స్కోర్లు చేయడం అంత సులువు కాదు. ఈ సీజన్‌లో చెన్నై, ముంబయి మధ్య జరిగిన మ్యాచ్‌లోనూ స్పిన్నర్లు కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. నూర్ అహ్మద్, అశ్విన్, రవీంద్ర జడేజాలతో కూడిన స్పిన్ త్రయాన్ని ఎదుర్కోవడం ఆర్సీబీ బ్యాటర్లకు సవాలే. ఆర్సీబీ స్పిన్నర్లు కృనాల్ పాండ్య, సుయాశ్ శర్మ, లివింగ్‌స్టోన్ చెన్నై బ్యాటర్లను ఎలా కట్టడి చేస్తారో చూడాలి. ఈ మైదానంలో 170–180 స్కోరును కూడా కాపాడుకోవచ్చు. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఫామ్‌లో ఉండటం ఆర్సీబీకి కలిసొచ్చే అంశం. రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, రాహుల్ త్రిపాఠి, శివమ్ దూబె వంటి స్టార్ ఆటగాళ్లతో చెన్నై బ్యాటింగ్ లైనప్ బలంగా కనిపిస్తోంది. గత సీజన్ మాదిరిగా ధోనీ నుంచి మరోసారి భారీ సిక్స్‌లను చూడాలనేది అభిమానుల ఆకాంక్ష. తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ 2 బంతులను మాత్రమే ఎదుర్కొన్నాడు. పరుగులేమీ చేయకపోయినా అజేయంగా నిలిచాడు. ఇప్పుడు ఆర్సీబీతో మ్యాచ్‌లో స్పిన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొన్న జట్టుకు విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు.

గత మ్యాచ్‌లో ఏమైందంటే?

ఓవరాల్‌గా సీఎస్కేపై ఆర్సీబీకి గొప్ప రికార్డు లేనప్పటికీ ఇరుజట్ల మధ్య జరిగిన చివరి మ్యాచ్‌లో బెంగళూరే విజయం సాధించింది. 2024లో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు సంచలన విజయంతో ప్లేఆఫ్స్‌కు చేరింది. చివరి ఓవర్‌లో 18 పరుగులు చేస్తే చెన్నై నాకౌట్‌కు వెళ్లేది. కానీ ఆర్సీబీ బౌలర్ యశ్ దయాళ్ ఏడు పరుగులే ఇచ్చి ఎంఎస్ ధోనీ (%మీా ఐష్ట్రశీఅఱ%) వికెట్‌ను తీశాడు. దీంతో ఆ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సీఎస్కే లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంబరాల్లో మునిగిపోయిన బెంగళూరు ఆటగాళ్లు.. చెన్నై ప్లేయర్లతో కరచాలనం చేసేందుకూ కాస్త సమయం తీసుకున్నారు. మ్యాచ్ అయిపోయిన తర్వాత ధోనీ మైదానంలోకి వచ్చి వారి కోసం వేచి చూశాడు. అయితే, ఎంతకూ రాకపోవడంతో అక్కడున్న వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చి డగౌట్‌కు వెళ్లిపోయాడు. అప్పట్లో ఇది చర్చనీయాంశంగా మారింది.

# రోహిత్ ఇంగ్లాండ్‌కు వెళ్లడా..?




ముంబయి: పేలవ ఫామ్ కారణంగా ఆస్ట్రేలియా పర్యటనలో ఆఖరి టెస్టు తుది జట్టు నుంచి వైదొలిగాడు టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ( టెస్టుల్లో ఇక అతడి కెరీర్ ముగిసినట్లే అనిపించింది అప్పుడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును ముందుండి నడిపించాక.. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో తలపడే భారత జట్టుకు రోహితే కెప్టెన్ అని వార్తలొచ్చాయి. అయితే ఆ టెస్టు సిరీస్ ఆడేందుకు రోహిత్ సుముఖంగా లేడని, ఈ విషయాన్ని సెలక్టర్లకు ఇప్పటికే స్పష్టం చేశాడని సమాచారం. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన రోహిత్ కేవలం 31 పరుగులే చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు జట్టులో కొనసాగనున్నాడు. 45 రోజుల ఇంగ్లాండ్ పర్యటన జూన్ 20న హెడింగ్లిలో ఆరంభమయ్యే టెస్టుతో మొదలవుతుంది. అంతకుముందు మే, జూన్‌లో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడేందుకు భారత-ఎ జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. టెస్టు సిరీస్ సన్నాహకాల్లో భాగంగా నిర్వహించనున్న ఈ రెండు మ్యాచ్‌ల కోసం భారత టెస్టు జట్టులోని ప్రధాన ఆటగాళ్లు వెళ్లనున్నారని సమాచరం.

రోహిత్, కోహ్లి ఎ ప్లస్ నుంచి ఎలోకి!

బీసీసీఐ త్వరలో ప్రకటించబోయే సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాతో స్టార్ క్రికెటర్లు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి , రవీంద్ర జడేజా ఎ ప్లస్ నుంచి ఎ జాబితాలోకి వచ్చే అవకాశాలున్నాయి. ఈ ముగ్గురు ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకడమే కారణం. మూడు ఫార్మాట్లలో దేశానికి ప్రాతినిధ్యం వహించే ప్లేయర్లకే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఎ ప్లస్ జాబితాలో చోటు దక్కుతుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈనెల 29న గవాహటిలో సమావేశం కానుంది. జూన్‌లో ఆరంభమయ్యే ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేయడంతో పాటు ఈ ఏడాది పురుషుల సెంట్రల్ కాంట్రాక్ట్ వివరాలను కూడా వెల్లడించే అవకాశం ఉంది. బీసీసీఐ క్రమశిక్షణ చర్యలకు గురై కాంట్రాక్ట్ పోగొట్టుకున్న స్టార్ ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ పేర్లు కూడా పరిశీలనకు రానున్నాయి. శ్రేయస్ ఎరు చేర్చడం దాదాపు ఖాయం. ఇషాన్ గురించి సెలక్టర్లు చర్చించబోతున్నారు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన శ్రేయస్.. తాజాగా టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. మరోవైపు దేశవాళీలో స్థిరంగా రాణిస్తున్న కిషన్ .తాజాగా ఐపీఎల్-18లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున సెంచరీతో మెరిశాడు. యువ కెరటాలు నితీష్ కుమార్‌రెడ్డి, అభిషేక్‌శర్మలకు కాంట్రాక్ట్ దక్కే ఛాన్స్ ఉంది. మహిళల విభాగంలో బీసీసీఐ గత వారమే సెంట్రల్ కాంట్రాక్ట్ వివరాలను వెల్లడించింది.

# జీబ్లీ క్రేజ్ మామూలుగా లేదు.. లిమిట్ పెడుతున్నాం: ఓపెన్ ఏఐ




: కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్‌ల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో యూజర్లను పెంచుకొనేందుకు ఆయా సంస్థలు కొత్త మోడళ్లను, అద్భుతమైన ఫీచర్లను పరిచయం చేస్తున్నాయి. ఇందులోభాగంగా ఓపెన్ ఏఐ సంస్థ ఇటీవల చాట్‌జీపీటీలో జీబ్లీ స్టైల్ ఫిల్టర్‌ను ప్రవేశపెట్టింది. బాలీవుడ్‌లోని ఐకానిక్ రాజ్-సిమ్రాన్ ట్రైన్ సీన్, ట్రంప్‌పై హత్యాయత్నం సహా పలురకాల ఫొటోలకు యానిమేషన్ రూపం ఇస్తూ జీబ్లీ ఫిల్టర్ వినియోగదారులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. అయితే ఈ ఫిల్టర్‌ను విపరీతంగా వినియోగిస్తుండడం వల్ల తమ జీపీయూ (వ్యవస్థపై అధిక భారం పడుతోందని, అందుకే దీనికి లిమిట్ పెడుతున్నామని ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ (పేర్కొన్నారు.

“జీబ్లీ స్టైల్ ఫిల్టర్ చిత్రాలను వినియోగదారులు విపరీతంగా ఇష్టపడుతున్నారు. ఇది మాకు ఆనందకరమైన విషయమే. కానీ.. దీనివల్ల జీపీయూ, ఓపెన్ ఏఐ సర్వర్‌పై భారం పడుతుండడం, మా సేవలు నెమ్మదిస్తుండడం వల్ల ఈ నిర్ణయం తీసకున్నాము. త్వరలో చాట్‌జీపీటీ ఉచిత వినియోగదారులకు కూడా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువస్తాం” అని జీబ్లీ స్టైల్ ఫిల్టర్ తెలిపారు. ఓపెన్ ఏఐ రెండురోజుల క్రితం యూజర్ల కోసం సరికొత్త ఇమేజ్ జనరేషన్ ఫీచర్‌ను ఆవిష్కరించింది. శామ్‌ఆల్ట్‌మన్ ) మాట్లాడుతూ ఇదో అద్భుతమైన సాంకేతికతగా వర్ణించారు.

మునుపటి ఏఐ మోడల్ కంటే ఇది మెరుగ్గా పనిచేస్తుందని ఓపెన్‌ఏఐ తెలిపింది. ఈ జీపీటీ-4 మోడల్ మెరుగైన కచ్చితత్వం, సందర్భోచితంగా, అవగాహనతో చిత్రాల్ని రూపొందించడంలో శిక్షణ పొందిందని పేర్కొంది. గతంలో ఉన్న లిమిటేషన్ల కంటే దీని పరిధిని పెంచినట్లు తెలిపింది. నాన్-లాటిన్ లాంగ్వేజ్‌లో ప్రాంప్ట్ ఇస్తే ఒక్కోసారి రెండరింగ్ చేసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిసార్లు తప్పుగా క్రాప్ చేస్తుందని, అత్యంత సంక్లిష్టమైన చిత్రాల్లో మార్పులు చేసే సమయంలో ఒక్కోసారి సరిగ్గా పనిచేయకపోవచ్చని తెలిపింది. ఈ సవాళ్లను పరిష్కరిస్తామని పేర్కొంది.

జీబ్లీ స్టైల్ ఫిల్టర్ వినియోగించిన వైట్‌హౌస్

చాట్‌జీపీటీలో జీబ్లీ ( స్టైల్ ఫిల్టర్‌ను ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే అన్నివర్గాల వినియోగదారులు దానిని విపరీతంగా వాడడం మొదలుపెట్టారు. అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ కూడా ఈ ఫీచర్ వినియోగదారుల జాబితాలో చేరింది. యూఎస్ ఇమిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తాజాగా అదుపులోకి తీసుకున్న వర్జీనియాకు చెందిన మాదక ద్రవ్యాల వ్యాపారి ఫొటోను ఇమేజ్ జనరేషన్ ఫీచర్‌ను వినియోగించి రూపొందించింది. దీనిని సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా

# జీతాల పెంపుపై గూగుల్ ఉద్యోగుల అసంతృప్తి




ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్‌లో పనిచేసే ఉద్యోగులు జీతాల పెంపుపై అసంతృప్తిగా ఉన్నారు. వారు ఆశించిన స్థాయిలో ఈ సంవత్సరం జీతాల పెంపు లేకపోవడమే ఇందుక్కారణంగా తెలుస్తోంది. ఈ అంశాన్ని సంస్థ ఉద్యోగులు ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ తన కథనంలో పేర్కొంది.

మార్చి 25న జరిగిన సమావేశంలో జీతాల పెంపు విషయం చర్చకు వచ్చింది. ఇందులో చాలామంది ఉద్యోగులు తాజా పెంపుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కంపెనీ ఆర్థిక సామర్థ్యం మెరుగ్గా ఉన్నప్పటికీ 2025 సంవత్సరానికి గానూ ప్యాకేజీని స్వల్పంగా పెంచినట్లు తెలిపారు. ముఖ్యంగా జీవన వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో గణనీయమైన జీతాల పెరుగుదల లేకపోవడంతో నిరాశ చెందారు. ఈవిషయంపై గూగుల్ వైస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందించారు. 80 శాతం కంటే ఎక్కువమంది ఉద్యోగులు 2025లో తమ వేతనాల్లో గత ఏడాదితో పోలిస్తే పెరుగుదల చూశారని తెలిపారు. అయితే నాన్-టెక్నికల్‌తో పాటు కొన్ని విభాగాల్లోని వాళ్లు మాత్రం తక్కువ ప్యాకేజీలు అందుకున్నట్లు ఆయన అంగీకరించారు.

తక్కువ జీతాల పెంపును ఎదుర్కొన్న ఉద్యోగులకు మెరుగైన వేతనం చెల్లించాలని గూగుల్ కోరుకుంటోందని జాన్ కేసీ పేర్కొన్నారు. అయితే అధిక పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించేలా ఈ పెంపు ఉంటుందని తెలిపారు. గూగుల్ జీతాల పెంపు గత ఏడాదిలో పెంచిన 8-10 శాతం జీతంతో పోలిస్తే కేవలం 3 శాతం మాత్రమే పెంచినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉండగా.. గూగుల్ గతేడాది డిసెంబర్‌లో పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించింది. మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఏఐ సంస్థల నుంచి పోటీ పెరుగుతున్న వేళ తన సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొంది.

# బీఎస్ఈ షేర్లు 17% జంప్.. కారణం ఇదే?



ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ బీఎస్ఈ షేర్లు నేడు ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెట్టాయి. ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు రోజును మార్చాలనే నిర్ణయాన్ని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో బీఎస్ఈ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 17 శాతం పెరిగాయి.

ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్.. వారాంతపు, నెలవారీ, త్రైమాసిక కాంట్రాక్ట్‌ల గడువును గురువారం నుంచి సోమవారానికి మార్చాలని ఎన్ఎస్ఈ తొలుత నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. గడువు తేదీని మార్చే ప్రణాళికను కొనసాగించవద్దని, ప్రస్తుతానికి యథాతథస్థితిని కొనసాగించాలని సూచించింది. దీంతో తాజా ప్రణాళికను వాయిదా వేయాలని ఎన్ఎస్ఈ నిర్ణయించుకుంది. ఈ ప్రకటనతో బీఎస్ఈ షేర్లు లాభాల బాట పట్టాయి. 12:45 గంటల సమయంలో ఈ షేర్లు 16.6 శాతం లాభంతో రూ.5,466 వద్ద ట్రేడవుతున్నాయి.

ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు సోమవారానికి మార్చాలనే ప్రణాళికను ఎన్ఎస్ఈ ప్రకటించిన సమయంలో బీఎస్ఈలో లిక్విడిటీ తగ్గిపోతుందనే భయాందోళనలు నెలకొన్నాయి. ఈ కారణంగా ఆ రోజు ట్రేడింగ్ సెషనల్‌లో షేర్లు 9 శాతం కుప్పకూలాయి. ప్రస్తుతం బీఎస్ఈ కాంట్రాక్ట్ గడువు మంగళవారం ఉండగా.. ఎన్ఎస్ఈ ఎక్స్‌పైరీ గురువారంగా ఉంది.

## ర్యాపిడో ‘పింక్’.. 2 లక్షల మంది మహిళా రైడర్లతో..

ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో మహిళలకు ఉపాధి అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ‘పింక్ మొబిలిటీ’ సేవల్ని విస్తరిస్తోంది. దీంతో దేశవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా మహిళలకు స్థిరమైన ఆదాయాన్ని సృష్టించడమే తమ లక్ష్యంగా పేర్కొంది.

మహిళలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సౌలభ్యం కల్పించేందుకు ఈ చొరవ చూపినట్లు కంపెనీ వెల్లడించింది. రానున్న మూడేళ్లలో దీనికి సంబంధించిన ప్రణాళికల్ని అమలు చేయనుంది. పింక్ మొబిలిటీ విస్తరణ కోసం ఆజాద్ ఫౌండేషన్, శాఖా కన్సల్టింగ్ వింగ్స్‌తో ర్యాపిడో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.




# ఏప్రిల్ 1 నుంచి మార్పులు: కొత్త పన్ను శ్లాబులు.. యూపీఐ, క్రెడిట్ కార్డు రూల్స్

ఎ మరికొన్ని రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. కొత్త ఏడాదిలో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. బడ్జెట్‌లో ప్రకటించిన ఆదాయపు పన్ను మార్పులు, కొత్త శ్లాబులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో పాటు క్రెడిట్ కార్డు రివార్డులు, యూపీఐ సేవలకు సంబంధించిన నిబంధనలూ మారనున్నాయి. ఆ వివరాలు ఇవీ..

రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్

ఆదాయపు పన్నుకు సంబంధించి ఇటీవల బడ్జెట్‌లో కీలక మార్పులు ప్రతిపాదించారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేలు కలుపుకొంటే రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేకుండా వేతన జీవులకు ఊరట కల్పించారు. అలాగే, రూ.25 వేలుగా ఉన్న రిబేట్‌ను రూ.60 వేలకు పెంచారు.

టీడీఎస్, టీసీఎస్ మార్పులు

ప్రస్తుత నిబంధనల ప్రకారం బ్యాంకుల్లోని డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు (60 ఏళ్లు పైబడిన వారికి) జమయ్యే వార్షిక వడ్డీ రూ.50,000 దాటితే.. దానిపై మూలం వద్ద పన్ను (టీడీఎస్) వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. 60 ఏళ్ల లోపు వ్యక్తులకు ఈ మొత్తాన్ని రూ.40,000 నుంచి రూ.50,000కు పెంచారు.

విదేశీ చెల్లింపులు (లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్-ఎల్ఆర్ఎస్) ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షలు దాటితే టీసీఎస్ (మూలం వద్ద పన్ను) వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ పరిమితి రూ.10 లక్షలకు పెరిగింది. బ్యాంకుల నుంచి విద్యా రుణం తీసుకుని, ఆ మొత్తాన్ని విద్యార్థి ఫీజు కోసం విదేశాలకు పంపితే ఇకపై ఎలాంటి టీసీఎస్ ఉండదు.

క్రెడిట్ కార్డులపై రివార్డుల్లో ఎస్‌బీఐ కార్డ్స్ కోత పెట్టింది. స్విగ్గీ, ఎయిరిండియా టికెట్ బుకింగ్‌లపై లభించే రివార్డులను కుదించింది. ఎస్‌బీఐ సింప్లీక్లిక్ క్రెడిట్ కార్డు, ఎయిరిండియా ఎస్‌బీఐ ప్లాటినమ్ కార్డు, ఎయిరిండియా ఎస్‌బీఐ సిగ్నేచర్ కార్డు హోల్డర్లకు వచ్చే ఏప్రిల్ 1 నుంచి ప్రయోజనాల్లో కోత పడనుంది. పూర్తి వివరాలుఎయిరిండియాలో విస్తారా విలీనం నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ కూడా విస్తారా క్రెడిట్ కార్డు రివార్డులను ఏప్రిల్ 18 నుంచి సవరించనుంది. ఆ తేదీన, లేదా ఆ తర్వాత ఎవరైతే కార్డును రెన్యువల్ చేస్తారో వారికి ఎలాంటి వార్షిక ఛార్జీలూ వర్తించవు. దీంతో పాటు కొన్ని ప్రయోజనాల్లోనూ కోత పడనుంది. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కూడా మార్చి 31 తర్వాత రెన్యువల్ అయ్యే విస్తారా కార్డులకు వార్షిక రుసుము తొలగించింది.

ఆ నంబర్లకు యూపీఐ సేవలు బంద్


ఇన్‌యాక్టివ్ లేదా వేరే వారికి కేటాయించిన మొబైల్ నంబర్లకు ఏప్రిల్ 1 నుంచి యూపీఐ సేవలు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సేవలందించే ప్రొవైడర్లకు.. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు జారీ చేసింది. అనధికారిక వాడకాన్ని, మోసాలను అరికట్టేందుకు ఆ నంబర్లను డీయాక్టివేట్ చేయాలని సూచించింది. పూర్తి వివరాలు

యూపీఐ లైట్ వ్యాలెట్‌లో లోడ్ చేసిన మొత్తాలను మళ్లీ బ్యాంక్ అకౌంట్‌కు పంపించే సదుపాయం కూడా ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. ఈ మేరకు పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు ఎన్‌పీసీఐ గతంలో సూచించింది. మార్చి 31లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అలాగే, యూపీఐ లైట్ వినియోగించాలంటే ఇకపై యాప్ పిన్, పాస్‌కోడ్, బయోమెట్రిక్ వంటివి వినియోగించాల్సి ఉంటుంది.

యులిప్స్‌కు ట్యాక్స్: యులిప్స్‌లో పెట్టుబడులు పెడుతుంటే ప్రీమియం మొత్తం రూ.2.5 లక్షలు దాటితే ఉపసంహరణ సమయంలో క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. 2025 బడ్జెట్‌లో ఈ మార్పును ప్రతిపాదించారు.వాత్సల్యకు పన్ను ఊరట: పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారి కోసం తీసుకొచ్చిన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం కింద కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి పన్ను మినహాయింపు పొందొచ్చు.

# గ్రామ అభివృద్ధి పేరుతో గ్రామ అభివృద్ధి కమిటీలు,వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్,మార్చి 28 : గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా ఎవరివద్దనైనా గ్రామ అభివృద్ధి కమిటీలు, వ్యక్తులు కానీ డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు సంస్థలు, వీడీసీలు ఎవరైనా డబ్బులు వసూలు చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. గురువారం జైనథ్ మండలం సాంగవీ గ్రామం శివారు పెన్గంగా నుండి ప్రభుత్వ పనుల నిమిత్తం ట్రాక్టరు లో ఇసుక తీసుకువెళుండగా సాంగ్వి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో చక్రి అను వ్యక్తి 300 రూపాయలు బలవంతంగా ట్రాక్టర్ డ్రైవర్ వద్ద నుండి తీసుకున్నట్లు, ట్రాక్టరు డ్రైవర్ షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లా లోకేశ్వర్ మండలంలోని బి సత్గం.భైంసా మండలం పెండ్ పల్లి గ్రామాలలో అక్రమ ఇసుకల రవాణా చేస్తూ విలేజ్ డెవలప్మెంట్ కొరకు ట్రాక్టర్ల ద్వారా వసూల్ లకు పాల్పడుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఎవరైనా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వద్ద కానీ అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# రసాభాసగా సాగిన మోరంపల్లి బంజర వారపు సంత

**-సర్కారివారి పాట రూ.35 లక్షలు**

**-ముందుకు రాని పాటదారులు**

**-వాయిదా పడిన సంత వేలంపాట**





బూర్గంపాడు, మార్చి 28 (భారతశక్తి): గ్రామస్థులకు, అధికారుల మధ్య మోరంపల్లి బంజర పశువులు, కూరగాయల సంవత్సరం కాలం పాటు వారపు సంతలో ఆశీలు వసూళ్లు చేసుకునేందుకు బహిరంగ వేలంపాట గ్రామస్థులకు అధికారులకు మాటల యుద్ధంలో రసాభాసగా సాగింది. గ్రామసభలు నిర్వహించకుండా గురువారం, శుక్రవారం సంత వేలంపాట ఎలా నిర్వహిస్తారని గ్రామస్థులు, డిపాజిట్ దారులు అధికారులను ప్రశ్నించారు. దీనితో అధికారులు ప్రతి ఏటా గురువారం, శుక్రవారం నిర్వహించే సంతకు గ్రామసభలు నిర్వహించరని సమాధానమిచ్చారు. మండల పరిధిలోని మోరంపల్లి బంజర కేంద్రంలో గురువారం పశువులు, శుక్రవారం కూరగాయలు, బందెల దొడ్డి లకు వేర్వేరుగా గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం సెక్రటరీ భవాని అధ్యక్షతన డిఎల్పీఓ సుధీర్ కుమార్ బహిరంగంగా వేలంపాట నిర్వహించారు. ముందుగా పశువులు సంత నిర్వహించేందుకు సర్కారివారి పాట రూ. 33లక్షలతో మొదలుపెట్టారు. డిపాజిట్ చేసిన పాటదారులకు పాట పాటకు మధ్య సర్కారు లక్షకు తగ్గకుండా వేలంలో పాడాలని సూచించారు. డిపాజిట్ చేసిన పాటదారులు ముందుకు రాకపోవడంతో రూ. 50లకు కుదించారు. అయిన ముందుకు రాక పోవడంతో రూ.25లకు తగ్గించారు. అయిన ఎవరూ ముందుకు రాలేదు. దీనితో గంట సేపు తాత్కాలికంగా వాయిదా వేశారు. కూరగాయలకు అమ్ముకునేవారి ఆశీలకు సర్కారివారి పాట రూ.3లక్షల 50వేలు మద్దతు తెలపడంతో ఎవరూ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపలేదు. కొత్తగా బందెల దొడ్డి ని కూడా సపరేటుగా వేలంపాట నిర్వహించారు. సర్కారు రూ. 2500 కు పాట మొదలు పెట్టగా అయిన డిపాజిట్ దారులు పాడేందుకు ముందుకు రాలేదు. గంట వాయిదా తర్వాత పశువులు, కూరగాయల ఆశీలకు కలిపి సర్కారివారి పాట రూ.35లక్షలకు వేలంపాట నిర్వహించారు. అయిన ఎవరూ వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తి చూపకపోవడంతో డిఎల్పీఓ జోక్యం చేసుకుని వాయిదా వేశారు. మరల ఎప్పుడూ వేలంపాట నిర్వహిస్తామనేది తెలియపరుస్తామని ముగించేశారు.

# సమాజ భద్రత మీ బాధ్యత, మీ ఆరోగ్య రక్షణకూ తీసుకోవాలి జాగ్రత్త: డా.జి. జానకీషర్మిల, ఎస్పీ



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28: నిర్మల్ జిల్లా ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో మరియు నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యది కారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది. ఇట్టి పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు , పోలీస్ సిబ్బందికి ఈ రోజు నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు. ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమం లో అవినాష్ కుమార్, రాజేష్ మీన, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్,ఎస్ఐ లు,ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వాక్స్ బోర్డ్ ఆస్తులు కాజేసే కుట్ర చేస్తున్న బీజేపీ



మందమర్రి టౌన్, మార్చి 28(భారత శక్తి):పట్టణం లోని మదీనా మజీద్ లో జుమ్మా నమాజ్ తర్వాత "జమాతే ఇస్లాం హింద్" గోదావరిఖని వైస్ ప్రెసిడెంట్ "మహమ్మద్ ఇస్మాల్ " ముస్లిం పర్సనల్ లా బోర్డు" మెంబర్ అధికార ప్రతినిధిమాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము కేంద్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ బోర్డు ఆస్తులు తమ ఆధీనంలోకి తీసుకోవాలని మదర్సాలను, మసీదులను, కబ్రా స్థానాలను, దర్గాలను, ఈదగలను, తమ ఆధీనంలో తీసుకోవాలని పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన చేస్తుంది. ఈ బిల్లుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యతిరేకం గా ఉన్నది. దీనివల్ల ముస్లింలకు చాలా నష్టం జరుగుతుంది. శుక్రవారం రెండవ జోన్ "మదీనా మసీదు"లో బాద్ జుమ్మా నమాజ్ తర్వాత కమిటీ సభ్యులు ఎండీ. షరీఫ్, ఎండీ. యాకూబ్, ఎండీ. బషీర్ ఇమామ్సబ్. ముస్లిం సోదరులు అందరూ అందరూ కలిసి "నల్లబ్యాడ్జ్" లు ధరించి నిరసన వ్యక్తం చేసినారు. ఈ బిల్లు ముస్లిం సోదరులకు అనుకూలంగా లేదని రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నదని తెలియపరిచినారు.

# రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి

**డిఆర్డిఏ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





కరీంనగర్, మార్చి 28(భారత శక్తి):జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు.

ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

# ఓబీ లో రికార్డ్ తిరగరాసిన పీకేఓసి-2

**- వరుసగా గత నాలుగు ఏండ్ల నుండి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకుంటున్న గని**

**- ఐదో ఏడాది కూడా అవార్డు అందుకోనున్న మైన్**

**-ప్రత్యేక అభినందనలు తెలిపిన సి.అండ్ ఎం.డి బలరాం**



మణుగూరు, మార్చి 28 (భారతశక్తి): ప్రకాశం ఖని ఓసి 2 గని ఓబీలో రికార్డ్ సృష్టించింది. గురువారం ఒక్క రోజులో లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీసి పీకే ఓసి-2గని మరోసారి సత్తా చాటింది. సాధారణంగా మూడు షిఫ్టులలో కలిపి రోజువారీ టార్గెట్ 62,000 క్యూబిక్ మీటర్ల ఉండగా గురువారం ఒక్కరోజు 22.5 గంటలలో(1,04,000)లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసిన మైన్ గా పీకే ఓసి 2 ఘనత సాధించింది. పీకే ఓసి 2 తన రికార్డును తానే బద్దలు కొట్టింది. 30.03.2021 రోజున 1,01,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి రికార్డ్ సృష్టించగా ఇప్పుడు గురువారం రోజున 1,04,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి తన పేరు మీదున్న రికార్డును బ్రేక్ చేసింది. 2020-21 ,2021-22, 2022-23, 2023-24, ఆర్థిక సంవత్సరాల లో ప్రతి సింగరేణి డే డిసెంబర్ 23 న యాంత్రిక సామర్థ్య వినియోగం లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును పీకే ఓసి 2 అందుకుంది. ఈ ఏడాది కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం లో మరోసారి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకోనుంది. అత్యధిక ఓబీ రావడంతో సింగరేణి సీ అండ్ ఎండి బలరాం అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వీ. సూర్యనారాయణ,డైరెక్టర్ పీ.పీ కే. వెంకటేశ్వర్లు,మణుగూరు ఏరియా జిఎం రాంచందర్ , అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. ప్రత్యేకంగా పీకే ఓసి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# భారతీయ జనతా కేంద్ర పార్టీ, రాష్ట్ర పార్టీ తలపెట్టిన ఒకే దేశం ఒకే ఎన్నిక లో భాగంగా బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28:నిర్మల్ జిల్లా భారతీయ జనతా కేంద్ర పార్టీ, రాష్ట్ర పార్టీ తలపెట్టిన ఒకే దేశం ఒకే ఎన్నిక లో భాగంగా నిర్మల్ లోని గాజులపేట్ లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్ , రావుల రామనాథ్ , మేడిశెమ్మె రాజు మాట్లాడుతూ సూచించినటువంటి అంశాలు అవినీతిరహిత ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ఒకే దేశం ఒకే ఎన్నిక దేశానికి అత్యంత ఆవశ్యకం 1952,1967 వరకు జరిగిన ఒకే ఎన్నికలో అప్పటి ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధికరమైనటువంటి పంచవర్ష ప్రణాళికలను తీసుకురావడం జరిగింది.కానీ కుటుంబ పాలన జరగదేమోనని భయంతో ఒకే దేశం ఒకే ఎన్నికను తుంగలో తొక్కి వివిధ కాలాలకు అనుకూలమైన ఎన్నికలను అప్పటి ప్రైమ్ మినిస్టర్ ఇందిరా గాంధీ దీనిని ఒకే ఎన్నికను పక్కన పెట్టినారు. భారతీయ జనతా పార్టీ 1984లో మరియు 2019 2024 ఎన్నికల బిజెపి మేనిఫెస్టోలో ఉంచడం జరిగింది.

కానీ లోక్ సభలో మరియు రాజ్యసభలో సరియైన సంఖ్యాబలం లేకపోవడంతో దీనిని అమలు చేయలేక పోయినది. ఇప్పుడైనా ప్రజలందరూ మేల్కొని ఒకే దేశం ఒకే ఎన్నికను ప్రోత్సహించి అమలుపరిచే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని వారు సూచించడం జరిగింది.ఈ కార్యశాలకు పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి ,బీజేవైఎం అధ్యక్షులు ఓడిసేలా అర్జున్ మరియు ఈ కార్యక్రమానికి సంబంధించిన కన్వీనర్లు గంగాధర్,మహేష్, అశోక్ నాయకులు కమల్ నాయన్, అకోజీ కిషన్, శ్రీరామోజి నరేష్,అల్లం భాస్కర్, గిల్లి విజయ్,కొండజీ శ్రవణ్, భరత్, ప్రసాద్, నందు, సంతోష్, ప్రవీణ్, నరేంద్ర చారి, అజయ్, రాజు మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది చారిత్రాత్మక సభ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మార్చి 28:ఉగాది పర్వదినం రోజున హుజుర్నగర్ లో నిర్వహించ తలపెట్టిన సభ చరిత్రలోనే చారిత్రాత్మకంగా నిలిచి పోతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి సన్న బియ్యం పంపిణీ అన్నది దేశ చరిత్రలోనే ఒక మైలు రాయి లాంటిదని ఆయన కొనియాడారు అటువంటి సన్నబియ్యం పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమం హుజుర్నగర్ కేంద్రంగా జరగడం ఇక్కడి ప్రజల అదృష్టంగా భావిస్తునన్నారని ఈ నెల 30 న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న విషయం విదితమే.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ప్రాంగణం వేదికగా జరప తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఐ.జి.సత్య నారాయణ జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్, ఎస్.పి నరసింహ తదితరులతో కలిసి పరిశీలించారు అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లీడర్, క్యాడర్ తో సభా ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపేందుకు గాను ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ఇక్కడి నుండి ప్రారంబించుకోవడం ఒక అద్భుతమైన ఘట్టాన్ని అవిష్కరించ బోతుందన్నారు.అటువంటి అద్భుతమైన ఘట్టంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయి రాష్ట్ర జనాభాలో 84 శాతానికి అందించ బోతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

భారత శక్తి

శనివారం, 29 మార్చి 2025

# కళ్లలో డిమెన్షియా జాడ

నమ్మశక్యం కానివైనా కొన్నింటిని నమ్మి తీరాల్సిందే. డిమెన్షియా, చూపు మధ్య సంబంధం ఇలాంటిదే. చూపు తగ్గటం వంటి మార్పులు డిమెన్షియాకు సంకేతం కావొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. డిమెన్షియా నిర్ధరణ కావటానికి 12 ఏళ్ల ముందే ఇవి జబ్బును పట్టి చూపుతుండటం విశేషం. అంటే క్రమం తప్పకుండా చూపును పరీక్షించుకోవటం, సమస్యలకు చికిత్స తీసుకోవటం ద్వారా డిమెన్షియా లక్షణాలను ముందే గుర్తించే అవకాశముందన్నమాట. ఇంతకీ ఈ రెండింటికీ సంబంధమేంటి?

కళ్లు మెదడుకు వాకిళ్లని చెప్పుకోవచ్చు. చూపు పోవటం, ఇతరత్రా మార్పులు చాలావరకూ డిమెన్షియా తొలి లక్షణాలతో ముడిపడి ఉండటమే దీనికి నిదర్శనం. మనం కళ్లతో చూసే దృశ్యాల ఆధారంగానే మెదడు ఆయా విషయాలను విడమరచుకుంటుంది, అంచనా వేస్తుంది, సమాచారాన్ని సంగ్రహిస్తుంది. పుస్తకం చదవటం దగ్గరి నుంచి వాహనాలను నడుపుతున్నప్పుడు పరిసరాలను గమనించటం వరకూ కళ్లు మనకు దారి చూపటమే కాదు.. చుట్టుపక్కల పరిస్థితులను మనమెలా అర్థం చేసుకుంటున్నామో కూడా తెలియ జేస్తాయి. దృశ్యాలను సరిగా విడమరచుకోలేక పోతున్నామంటే మెదడులో ఎంతోకొంత ప్రేరణ తగ్గిందనే అర్థం. చూపు తగ్గటం డిమెన్షియా తొలి హెచ్చరిక సంకేతం కావొచ్చని తాజా అధ్యయనం ఒకటి గట్టిగా చెప్పటం గమనార్హం. సుమారు 15 ఏళ్ల పాటు పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. ఇందులో కొందరిని ఎంచుకొని, దృశ్యాలను గుర్తించే సామర్థ్య పరీక్షను నిర్వహించారు. కదులుతున్న చుక్కల మధ్య ఉన్న త్రికోణాలను గుర్తించాలని సూచించారు. వీటిని ఎంత వేగంగా పసిగడుతున్నారో అధ్యయనం మొదట్లో నమోదు చేశారు. త్రికోణాలను నెమ్మదిగా గుర్తించినవారు, ఆలస్యంగా ప్రతిస్పందించినవారు ఆ తర్వాత డిమెన్షియా బారినపడినట్టు తేలింది. వీరికి మధుమేహం, పక్షవాతం, వినికిడి సమస్యల వంటివీ తలెత్తటం గమనార్హం.



డిమెన్షియాతో ముడిపడిన 14 జీవనశైలి ముప్పు కారకాలను లాన్సెట్ నిపుణుల బృందమూ ఆమధ్య గుర్తించింది. వీటిని మార్చుకోగలిగితే లేదా పరిష్కరించుకోగలిగితే డిమెన్షియా ముప్పును తగ్గించుకోవటానికీ వీలుంటుంది. వీటిల్లో ఒకటి చూపు లోపాలను సవరించుకోక పోవటం. నిజానికి చూపు పోవటం, మారటం అన్నివేళలా డిమెన్షియాకు దారితీయకపోవచ్చు గానీ ముప్పు పెరగటానికి దారితీస్తాయనటంలో సందేహం లేదు. కాబట్టి వీలైనంతవరకూ చూపు దెబ్బతినకుండా చూసుకోవటం ముఖ్యం. శుక్లాలు, నీటికాసులు, మాక్యులా క్షీణత వంటి సమస్యలేవైనా తలెత్తితే వెంటనే చికిత్స తీసుకోవాలనీ మరవరాదు.

# అలర్జీతోనూ చెవి నొప్పి



అలర్జీ అనగానే తుమ్ములు, ముక్కు దిబ్బడ, కళ్లు దురద పెట్టటం, ఉబ్బటం వంటివే ముందుగా గుర్తుకొస్తాయి. కానీ చెవి నొప్పి, దురద కూడా తలెత్తొచ్చు. అప్పటికే నొప్పి ఉంటే తీవ్రం కావొచ్చు కూడా. మన చెవి బయటి, మధ్య, లోపలి.. ఇలా మూడు భాగాలుగా ఉంటుంది. మధ్య చెవి నుంచి వచ్చే సన్నటి గొట్టం (యూస్టేషియన్ ట్యూబ్) ముక్కు వెనకాల కలుస్తుంటుంది. ఇది మధ్య చెవి నుంచి ద్రవాలను బయటకు తీసుకు రావటం ద్వారా లోపల ఒత్తిడిని తగ్గిస్తుంది. అలర్జీతో ముక్కు బిగుసుకుపోతే వాచిన కణజాలం యూస్టేషియన్ గొట్టాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా మూసేయొచ్చు. దీంతో పొడుస్తున్నట్టుగా లేదా స్వల్పంగా నొప్పి పుట్టొచ్చు. చెవి దిబ్బడ వేసినట్టుగానూ అనిపించొచ్చు.

# యువతకెందుకీ అలసట?



ఒకదాంతో మరోటి సంబంధం లేదని అనిపించినప్పటికీ ఇవన్నీ బడలిక, అలసట (ఫెటీగ్) సంకేతాలే. ప్రస్తుతం యువతలో ఎంతోమంది దీనికి గురవుతున్నారు. కారణాలను గుర్తించగలిగితే త్వరగా బయటపడే మార్గం లేకపోలేదు.

ఎందుకొస్తుంది?

యువతలో అలసటకు ప్రధాన కారణం ఆధునిక జీవనశైలేనని చెప్పుకోవచ్చు. ఒక క్రమమంటూ లేని నిద్ర, గాడి తప్పిన ఆహార అలవాట్లు, బద్ధకం, మానసిక ఒత్తిడి, పర్యావరణ అంశాలెన్నో బడలికకు దోహదం చేస్తుంటాయి.

చదువుల ఒత్తిడి, సామాజిక మాధ్యమాల వాడకం, పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటివి నిద్రను గణనీయంగా దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా శరీరంలోని జీవ గడియారమూ (సర్కేడియన్ రిథమ్) అస్తవ్యస్తమవుతుంది.

ఆహార అలవాట్లను చూస్తే- ప్రాసెస్డ్ ఫుడ్స్ తినటం, వేళకు భోజనం చేయకపోవటం వల్ల శరీరానికి రోజంతా అవసరమయ్యే శక్తి లభించటం కరవై పోతోంది. తరగతుల్లోనో, ఆఫీసుల్లోనో గంటల కొద్దీ కదలకుండా కూర్చోవటం.. టీవీలు, ల్యాప్‌టాప్‌ల ముందు కూలబడి ఎడతెగకుండా ఓటీటీలు, సినిమాలు చూడటం వంటి వాటితో బద్ధకం ఎక్కువైపోతోంది. శరీరానికి పని చెప్పకపోవటం వల్ల శక్తి, బలం సన్నగిల్లుతున్నాయి.

మానసిక ఒత్తిడి మరోవైపు. చదువుల్లో రాణించాలనే ఒత్తిడి, సామాజిక అంచనాలు, మున్ముందు కెరీర్ ఎలా ఉంటుందోననే దిగులు లాంటివి మానసిక అలటకు గురిచేస్తున్నాయి.

కాలుష్యం, ఎక్కువసేపు ఇంట్లోనే ఉండిపోవటం వల్ల ఎండ తగలకపోవటం, స్వచ్ఛమైన గాలి లభించకపోవటం వంటి పర్యావరణ అంశాలూ శక్తికి గండి కొడుతున్నాయి.

విటమిన్ డి, ఐరన్ లోపాలు.. హార్మోన్లు అస్తవ్యస్తం కావటమూ బాగానే ప్రభావం చూపుతున్నాయి.

– ఇలాంటివన్నీ దీర్ఘకాల అలసట, బడలికకు బీజం వేస్తున్నాయి, ఉద్ధృతం చేస్తున్నాయి.

ఎప్పుడు సమస్యాత్మకం?

తగినంత విశ్రాంతి తీసుకున్నా, నిద్రపోతున్నా కూడా అదేపనిగా అలసటకు గురవుతున్నా, రోజువారీ పనులు చేసుకోవటం మీద ఎక్కువగా ప్రభావం చూపుతున్నా తీవ్ర విషయంగానే పరిగణించాలి. ఆరు నెలలు దాటినా అలసట తగ్గకపోతే అప్రమత్తం కావాల్సిందే. అకారణంగా బరువు తగ్గటం, జ్వరం, రాత్రిపూట చెమటలు పడుతుంటే అసలే నిర్లక్ష్యం చేయొద్దు. బడలిక మూలంగా పనిలో రాణించలేకపోవటం, సామాజిక బంధాలు దెబ్బతినటం వంటివి గమనిస్తే సత్వరం డాక్టర్‌ను సంప్రదించాలి.

రాత్రిపూట నిద్రపోయినా ఉదయం బాగా అలసి పోతున్నా, శ్రమ చేసిన 24 గంటల తర్వాతా బడలికగా అనిపిస్తున్నా, కొత్త లక్షణాలు మొదలైనా, ఉన్న లక్షణాలు ఉద్ధృతమైనా హెచ్చరికగానే భావించాలి.

అలసటతో పాటు దిగులు, నిరాశ, నిస్పృహ, ఆందోళన, తరచూ మూడ్ మారటం వంటి మార్పులను గమనిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి.

దీర్ఘకాల నొప్పి, ఆలోచనలు సాఫీగా సాగకపోవటం, నిర్ణయాలు తీసుకోలేక పోవటం, ఏదైనా అవయవం గాడితప్పుతున్న సూచనలు కనిపించినా అశ్రద్ధ చేయొద్దు.

చిన్న జాగ్రత్తలే చాలు

వేళకు భోజనం చేయటం ముఖ్యం. అలాగే ప్రతి 3-4 గంటలకోసారి పండ్ల వంటి ఆరోగ్యకరమైన చిరుతిండి తినాలి. దీంతో శరీరానికి నిరంతరం అవసరమైన శక్తి లభిస్తుంది.

ఒంట్లో నీటి శాతం కొద్దిగా తగ్గినా అలసటకు దారితీయొచ్చు. కాబట్టి తగినంత నీరు తాగాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది దీర్ఘకాలంలో త్వరగా అలసిపోకుండా చూస్తుంది. కేవలం 15 నిమిషాలు నడిచినా ఉత్సాహం ఇనుమడిస్తుంది.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఎందుకంటే అధిక బరువు త్వరగా అలసిపోయేలా చేస్తుంది. గుండె మీదా ఎక్కువ భారం పడేస్తుంది.

రాత్రిపూట కంటి నిండా నిద్రపోవాలి. రోజూ ఒకే సమయానికి పడుకోవాలి, లేవాలి. పడుకోవటానికి ముందు విశ్రాంతి తీసుకోవాలి. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి పద్ధతులతో మానసికంగా ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. మధుమేహం, రక్తహీనత, గుండెజబ్బు, థైరాయిడ్ సమస్యలు, గురక, క్షయ వంటి సమస్యలూ అలసటకు కారణం కావొచ్చు. కాబట్టి ఇలాంటి జబ్బులేవైనా ఉన్నాయేమో పరీక్షించుకోవాలి. ఇలా బయటపడుతుందిఅలసట కేవలం శారీరకంగానే కాదు.. మానసికంగా, భావోద్వేగ లక్షణాల రూపంలోనూ బయటపడుతుంది. శారీరకంగా- తగినంత విశ్రాంతి తీసుకున్నా అదేపనిగా అలసిపోవటం, కండరాల బలహీనత, తలనొప్పులు, సమన్వయం కొరవడటం, నిద్రలేమి, పగలంతా మగతగా అనిపించటం, రోజువారీ పనులు, వ్యాయామం వంటివి చేయటం కష్టంగా అనిపించటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

# భారీ ఆపదే

ప్రపంచం బరువెక్కుతోంది! ఇప్పుడు ఊబకాయం 'భారీ'గా భయపెడుతోంది. పెద్దా చిన్నా తారతమ్యం లేకుండా విరుచుకు పడుతోంది. కేవలం 50 ఏళ్లలోనే ఊబకాయుల సంఖ్య మూడు రెట్లు పెరిగింది! పిల్లలు, యుక్తవయస్కుల్లోనైతే దాదాపు ఐదు రెట్లు ఎక్కువైంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే పదేళ్లలో ఊబకాయంతో బాధపడుతున్నవారి సంఖ్య



190 కోట్లకు ఎగబాకొచ్చని అంచనా. బాల ఊబకాయం రెట్టింపయ్యే ప్రమాదమూ ఉంది. అందుకే దీన్ని కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా.. వైద్య, ప్రభుత్వ విధాన, పర్యావరణ వ్యవస్థలన్నీ కలిసికట్టుగా పరిష్కరించాల్సిన అవసరముందని వరల్డ్ ఒబేసిటీ డే నినదిస్తోంది. దీన్నుంచి బయటపడాలని సూచిస్తోంది.

ఊబకాయమనేది శరీరాకృతికి సంబంధించిందే కాదు. ఇదో సంక్లిష్ట సమస్య. ఇంతకీ ఊబకాయమంటే? ఆరోగ్యాన్ని దెబ్బతీసే స్థాయిలో శరీరంలో కొవ్వు పోగుపడటం. ఇది మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్ల వంటి సాంక్రమికేతర జబ్బులను తెచ్చి పెట్టటమే కాదు.. ప్రత్యేకించీ ఊబకాయం ఒక జబ్బు కావటం గమనార్హం. ఒకసారి వచ్చిందంటే దీర్ఘకాలంగా ఉండిపోతుంది. తగ్గినా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే మళ్లీ మళ్లీ తిరగబెడుతుంది. అందుకే ముందు నుంచే దీన్ని నివారించుకోవటం, బరువు పెరిగితే తగ్గించుకోవటం, మరీ మితిమీరితే చికిత్స తీసుకోవటం తప్పనిసరి.

జబ్బుల ఊబి

ఊబకాయం తల నుంచి పాదాల వరకూ అన్నింటి మీదా ప్రభావం చూపుతుంది. రకరకాల సమస్యలకు దారితీస్తుంది.

చురుకుదనం తగ్గటం: ఊబకాయం మూలంగా గుండె, ఊపిరితిత్తుల మీద అదనపు భారం పడుతుంది. దీంతో శ్వాస సరిగా తీసుకోలేరు. అలాగే కొందరికి నిద్రపోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆగుతుంది (స్లీప్ అప్నియా). అప్పుడు గట్టిగా గురకక పెడుతూ శ్వాస తీసుకుంటుంటారు. వీటి మూలంగా రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గుతుంది. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోతే మర్నాడు చురుకుదనం, హుషారు తగ్గుతుంది. జాగరూకత మందగిస్తుంది. విషయ గ్రహణ సామర్థ్యం తగ్గుతుంది. ఊబకాయంతో పార్శ్వనొప్పి వచ్చే అవకాశమూ ఉంది.

అధిక రక్తపోటు: శరీర పరిమాణం, కణజాలం పెరిగితే రక్తనాళాల్లో రక్త ప్రవాహ వేగాన్ని ఎదుర్కొనే నిరోధకత (పెరిఫెరల్ రెసిస్టెన్స్) పెరుగుతుంది. ఇది రక్తపోటు పెరగటానికి దారితీస్తుంది. హైబీపీతో గుండెపోటు, పక్షవాతం ముప్పులూ ఎక్కువవుతాయి. మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ కూడా తోడైతే ఈ జబ్బుల ముప్పు మరింత పెరుగుతుంది.

మధుమేహం: ఊబకాయంతో కణాలు ఇన్సులిన్‌కు స్పందించే సామర్థ్యం తగ్గుతుంది (ఇన్సులిన్ రెసిస్టెన్స్). దీంతో కణాల్లోకి గ్లూకోజు అంతగా చేరుకోదు. ఫలితంగా రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగి మధుమేహానికి దారితీస్తుంది.

జీర్ణ సమస్యలు: బరువు పెరుగుతున్నకొద్దీ జీర్ణాశయం మీద ఒత్తిడి ఎక్కువవుతుంది. దీంతో లోపలి ఆమ్లం పైకి గొంతులోకి ఎగదన్నుకొస్తుంది (జీఈఆర్‌డీ). ఛాతీలో మంట వంటివి వేధిస్తాయి. కొందరికి ఊబకాయంతో మలబద్ధకమూ తలెత్తొచ్చు. కుంగుబాటు: ఊబకాయాన్ని నామోషీగా భావించటం కుంగుబాటుకు దారితీయొచ్చు. కుంగుబాటు మూలంగా అధికంగా తినటంతో మరింత బరువూ పెరగొచ్చు. ఇలా ఇదొక విషవలయంగా తయారవుతుంది.

మోకాళ్ల నొప్పులు: బరువు పెరిగితే మోకాళ్ల మీద ఇంకాస్త ఎక్కువ భారం పడుతుంది. దీన్ని మోయలేక కీళ్లు క్రమంగా అరిగి, మోకాళ్ల నొప్పులకు దారితీస్తుంది. దీంతో నడవటమూ కష్టమవుతుంది. ఇదీ బరువు పెరగటానికి కారణమవుతుంది. ఒంట్లో యూరిక్ ఆమ్లం మోతాదులు పెరగటం వల్ల గౌట్ వంటి సమస్యలూ తలెత్తొచ్చు

అధిక కొలెస్ట్రాల్: ఊబకాయుల్లో చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరైడ్లు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) తక్కువగా ఉంటుంది. ఇవి గుండె, కాలేయం మీద ప్రత్యక్షంగా ప్రభావం చూపుతాయి. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడటం, కాలేయానికి కొవ్వు పట్టటం ఎక్కువవుతాయి.

సంతానలేమి: అధిక బరువు మూలంగా మహిళల్లో హార్మోన్ల వ్యవస్థ అస్తవ్యస్తమై అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓడీ) తలెత్తొచ్చు. నెలసరి గాడి తప్పొచ్చు. ఫలితంగా సంతానం కలగటంలో ఇబ్బందులు తలెత్తొచ్చు. ఊబకాయం మూలంగా గర్భధారణ సమయంలో, కాన్పు జరిగేటప్పుడూ సమస్యలు ఎదురవ్వచ్చు.

క్యాన్సర్లు: అధిక బరువు గలవారిలో రొమ్ము, పెద్దపేగు, ఎండోమెట్రియం క్యాన్సర్లు ఎక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి. మహిళల్లో అండాశయ, గర్భాశయ క్యాన్సర్ల ముప్పు గణనీయంగా పెరుగుతుంది.

పేగు బ్యాక్టీరియా అస్తవ్యస్తం: ఊబకాయంతో పేగుల్లో చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశముంది. ఇది జీర్ణకోశ సమస్యలకు దారితీయటంతో పాటు రోగనిరోధక శక్తినీ దెబ్బతీయొచ్చు.

కాలి సిరల్లో ఉబ్బు, కళ్ల చుట్టూ కొవ్వు ముద్దలు ఏర్పడటం, మెడ చుట్టూ చర్మం నల్లగా అవటం, అధిక రక్తపోటు, మధుమేహం మూలంగా కిడ్నీలు దెబ్బతినటం వంటివీ తలెత్తే ప్రమాదముంది.

కారణాలేంటి?

ఆహార అలవాట్లు, హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా మహిళల్లో నెలసరి నిలిచే దశలో హార్మోన్లు అస్తవ్యస్తం కావటం.. జన్యుపరంగా వంశపారంపర్యంగా వచ్చే స్వభావం ఉండటం.. పిండి పదార్థాలు, తీపి, కొవ్వు, జంక్‌ఫుడ్ ఎక్కువగా తినటం.. శారీరక శ్రమ తగ్గటం, బద్ధకం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, సామాజిక ఆర్థిక స్థితిగతులు, పర్యావరణ అంశాల వంటివెన్నో ఊబకాయానికి దారితీస్తుంటాయి. వీటిని సరిగా అర్థం చేసుకోకపోవటం వల్లనే ఎంతోమంది ఊబకాయులు నగుబాటుకు లోనవటం, తమను తాము నిందించుకోవటం గమనిస్తున్నాం. దీని కన్నా సమస్యను అర్థం చేసుకోవటం ముఖ్యం. కారణాలను గుర్తిస్తే, పాటించాల్సిన జాగ్రత్తలు తెలిస్తే తగ్గించుకోవటం తేలికవుతుంది. ఇదీ కొలమానంఊబకాయాన్ని ప్రధానంగా శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) ఆధారంగానే నిర్ధరిస్తున్నారు. ఎత్తును (మీటర్లలో) ఎత్తుతో గుణించి, ఆ వచ్చినదాంతో బరువును భాగిస్తే బీఎంఐ తెలుస్తుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy